

విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి, అన్ని రంగాల్లో వారు రాణించేందుకు కరీంనగర్ జిల్లాలో వినూత్నంగా చేపట్టిన స్టూడెంట్స్ క్లబ్బుల ఏర్పాటు విధానం రాష్ట్రానికి స్ఫూర్తిదాయ కమని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈ విధానాన్ని రాష్ట్రమంతా అమలు చేయాల్సిందిగా ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని వెల్లడించారు. జిల్లాలోని 172 పాఠశాల ల్లో ఏర్పాటు చేసిన, స్నేహిత, ఈకో స్పోర్ట్స్, కాన్షియస్ నెస్, లిటరల్లి ల్యాథర్న్ క్లబ్బుల లో సభ్యులుగా ఉన్న 2566 మంది విద్యార్థులకు కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ టీషర్టుల ను,బ్యాడ్జీలను అందించారు. జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో 578 పాఠశాలలకు గ్యాస్ కనెక్షన్లను అందజేశారు.

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త




# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

మంగళవారం 18 నవంబర్ 2025 | 16 పేజీలు





2లో

## విద్య,వైద్య రంగానికి మరిన్ని

# నిధులు ఇస్తాం..!

### ప్రతి ఏడాది సైకిళ్ల పరీక్ష ఫీజు చెల్లిస్తాం.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి



2లో

## గురుకులాల పైన ప్రభుత్వం

# ప్రత్యేక శ్రద్ధ

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

మంథని రూరల్ ప్రభాతవార్త: గురుకులాల పైన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ఆయన తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రవి, బోధన, బోధనేతర బృందం ఆయనకు ఘనస్వాగతం పలికారు.

# ఇంకెన్నాళ్లీ తిప్పలు.?



2లో

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జడ్.పి.హెచ్. ఎస్ హైస్కూల్)లో మధ్యాహ్న భోజనశాల నిర్మాణం పూర్తికా వచ్చిన మిగతా పనులు పూర్తి చేయక అర్ధాంతరంగా నిలిచి పోవడంతో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 285 మంది విద్యార్థులు చదువుకుం టున్నారు. ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత బి ఆర్.ఎస్ ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా డైనింగ్ హాల్ నిర్మాణ పనులు చేపట్టగా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయలేదు.

*భోజనశాల ప్రారంభం అయ్యేది ఎప్పుడు..?*

*పాఠశాలకు అందుబాటులో లేని డైనింగ్ హాల్*

*ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు ..?*

*బిల్లులు రావట్లేదని పూర్తి చేయని పనులు..*

*అవస్థలు పడుతున్న విద్యార్థులు*

*నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలి..*

## ఆలస్యంగా వెలుగులోకి

# డిపాజిట్ నిధుల స్వాహా...?

### విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు

కోరుట్ల, ప్రభాతవార్త : కోరుట్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కాషన్ మనీ డిపాజిట్ నిధులు స్వాహ అయిన ఘటన ఆలస్యంగా వెలుగు వచ్చింది. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో సుమారు 30 సంవత్సరాల నుండి సేకరించిన రూ.17 లక్షల సీఎండీ నిధులు కళాశాలకు చెందిన బ్యాంక్ అకౌంట్లో డిపాజిట్ చేశారు.



2లో

# సెంటర్‌ను పట్టించుకోని పర్యవేక్షణ అధికారి

### 6 నెలలు నుండి కన్నెత్తి చూడని సూపర్ వైజర్

### 10 రోజుల నుండి కోడిగుడ్ల సరఫరా నిలిపివేత

మంథని రూరల్ ప్రభాతవార్త: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు, తల్లులకు గర్భిణీలకు, పౌష్టికాహారాన్ని అందిస్తూ చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్ ఆరు నెలల నుండి సందర్శించక పోవడం పట్ల ప్రభుత్వ ఉద్దేశం నెరవేరటం లేదు.



2లో

# ఇంకెన్నాళ్లీ తిప్పలు.?

### మధ్యాహ్నం భోజనశాల ప్రారంభం అయ్యేది ఎప్పుడు..?
### పీఎం శ్రీ బీర్పూర్ పాఠశాలకు అందుబాటులో లేని డైనింగ్ హాల్
### డైనింగ్ హాల్ ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు ..?
### బిల్లులు రావట్లేదని పూర్తి చేయని డైనింగ్ హాల్ పనులు..
### భోజన సమయంలో అవస్థలు పడుతున్న విద్యార్థులు.
### డైనింగ్ హాల్ నిర్మాణానికి అధికారులు చర్యలు చేపట్టాలి..
### విద్యార్థుల తల్లిదండ్రులు

**బీర్ పూర్ ప్రభాత వార్త.** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండల కేంద్రంలోని పీ.ఎం.శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల(జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్ ) లో మధ్యాహ్న భోజనశాల నిర్మాణం పూర్తికావచ్చిన మిగతా పనులు పూర్తి చేయక అర్ధాంతరంగా నిలిచిపోవడంతో మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పీఎం శ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 6 వ తరగతి నుండి పదవ తరగతి వరకు మొత్తం 285 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు మౌలిక వసతుల కల్పనలో భాగంగా గత బి ఆర్.ఎస్ ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా డైనింగ్ హాల్ నిర్మాణ పనులు చేపట్టగా బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్లు పనులు పూర్తి చేయలేదు. అదే సమయంలో ప్రభుత్వం మారడంతో మన ఊరు మనబడి పథకంలో చేపట్టిన పనుల బిల్లులు రావట్లేదని పూర్తికావవచ్చిన డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి చేయకపోవడంతో శిథిలావస్థకు చేరుకునే దశకు వచ్చింది. పేరుకే పి.ఎం.శ్రీ పాఠశాల.. డైనింగ్ హాల్ నిర్మాణం ఆగిపోయిన అడిగే వారు లేరు..? మండలంలో ఏకైక పిఎంశ్రీ పాఠశాల బీర్పూర్ పాఠశాల, ప్రభుత్వ పాఠశాల ల్లో చదివే విద్యార్థులకు అన్ని రకాల వసతులు కలిపించాలని ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు వసతుల కోసం నిధులు విడుదల చేస్తున్నప్పటికీ గత ప్రభుత్వ హయాంలో నిర్మాణం ప్రారంభించిన డైనింగ్ హాల్ పనులు పూర్తికాక , నూతనంగా ఈ ప్రభుత్వ హయాంలో మరొక డైనింగ్ హాల్ నిర్మాణం మంజూరు కాక మధ్యలో సరైన భోజన వసతి లేక పాఠశాల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. డైనింగ్ హాల్ నిర్మాణం ఆగిపోయి ఇప్పటికి రెండు సంవత్సరాలు కావస్తున్నది. ఎవరు డైనింగ్ హాల్ నిర్మాణం గురించి పట్టించుకున్న పాపాన పోవట్లేదని, ఏమన్నా అంటే గత ప్రభుత్వం చేపట్టింది బిల్లులు రానిదే ప్రారంభం కాదని పనులు చేయలేమని కాంట్రాక్టర్ తెలపడం, కనీసం ఇప్పుడున్న ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు ఏదో విధంగా నిర్మాణం పూర్తి చేస్తారంటే ఎవరు పట్టించుకోక నిర్మాణం పూర్తి అయిన డైనింగ్ హాలు గాలివానలకు డ్యామేజ్ అవుతుంది .గతంలో గాలి వానల బీభత్సవంలో పూర్తి అయిన డైనింగ్ హాల్ పై ఉన్న రేకులు ఊడిపోయి కిందపడిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రారంభం కాకుండా నే శిథిలవస్థకు చేరుకుంటుందా ఈ డైనింగ్ హాల్.. విద్యార్థుల అవసరాలకు ఉపయోగపడాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తికావచ్చిన బిల్లులు రావట్లేదని కాంట్రాక్టర్ పనులు పూర్తి చేయకుండా ఉపాధ్యాయులకు అప్పగించకపోవడం వలన పూర్తికావచ్చిన డైనింగ్ హాల్ నిర్మాణం ప్రారంభం కాకుండానే శిథిలావస్థకు చేరుకుంటుందా అనే అనుమానం విద్యార్థుల తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో అవస్థలు పడుతున్న విద్యార్థులు.. ఏది ఏమైనా డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి కాకపోవడంతో విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో చెట్ల కింద మట్టినేలపైన కూర్చొని భోజనాలు చేస్తున్నారు. పీఎం శ్రీ పాఠశాల లో చదువుకునే విద్యార్థులకు డైనింగ్ హాల్ లేకపోవడంతో ఇలా కటిక నేల మీద కూర్చొని భోజనం చేయాల్సిన పరిస్థితి.డైనింగ్ హాల్ ప్రారంభించి ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు పైన కావస్తుంది. ప్రభుత్వాలు ,అధికారులు,ఒకరి మీద ఒకరు నెపంతో విద్యార్థుల వసతుల కల్పనలో ప్రభుత్వ లక్ష్యం నెరవేరటం లేదని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మంచి వసతిని కల్పించి ఇవ్వాలనుకున్న గత ప్రభుత్వం,ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం నెరవేరట్లేదు. డైనింగ్ హాల్ పూర్తి కావాచ్చిన ప్రారంభం కావట్లేదు ప్రారంభం కాకపోవడానికి గల కారణాలు విశ్లేషించి అధికారులు తగిన చర్యలు చేపట్టి గత ప్రభుత్వ పథకం లోని పనిని ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన నూతన పథకల ద్వారా పని పూర్తి చేయడానికి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు సాధ్యమైనంత తొందరగా డైనింగ్ హాల్ నిర్మాణం పూర్తి చేసి ప్రారంభించి అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# గురుకులాల పైన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

### ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**మంథని రూరల్ ప్రభాతవార్త:** గురుకులాల పైన ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించిందని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పేర్కొన్నారు. సోమవారం మంథని పట్టణం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) ఆయన తనిఖీ చేశారు. ప్రిన్సిపాల్ శ్రీనాథ్, వైస్ ప్రిన్సిపాల్ నవీన్, జూనియర్ వైస్ ప్రిన్సిపల్ రవి, బోధన, బోధనేతర బృందం ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాల పైన ప్రత్యేక శ్రద్ధ వహించిందని, విద్యార్థులు గురుకులాలను ఉపయోగించుకొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులని ఆయన సూచించారు. విద్యార్థులకు సంబంధించి నటువంటి సౌకర్యాలు ఎల్లప్పుడు అందుబాటులో ఉంచాలని ప్రిన్సిపాల్ ను సూచించారు. పిల్లలకు అందిస్తున్నటువంటి ఆహార విషయంలో, చదువు విషయంలో సంతృప్తి చెందినట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాలకు సంబంధించినటువంటి పెండింగ్ పనులను అధికారులతో సమన్వయ పరచుకొని పూర్తిచేయాలని ఆయన సూచించారు. పదవ తరగతి, ఇంటర్మీడియట్ విద్యార్థులను వచ్చే పరీక్షలకు సంసిద్ధత చేయాలని ఆయన సూచించారు. గురుకులాల విద్యార్థులకు ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యులు కొంకటి లక్ష్మీనారాయణ, రేణుకుంట ప్రవీణ్, రమేష్, కుస్రం నీలదేవి, జిల్లా శంకర్, పెద్దపల్లి జిల్లా షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ ఆఫీసర్ రవీందర్, మంథని ఆర్డిఓ సురేష్, పెద్దపెల్లి జిల్లా గురుకులాల కోఆర్డినేటర్ దేవసేన, మంథని ఎమ్మార్వో కుమారస్వామి, ఎస్సై రమేష్, మాజీ అటవీ శాఖ రేంజర్ బి. రాజయ్య సీనియర్ అధ్యాపకులు సరిత, బోధన, బోధనేతర బృందం, తదితరులు పాల్గొన్నారు.

# విద్య,వైద్య రంగానికి మరిన్ని నిధులు ఇస్తాం

మొదటిపేజీ తరువాయి

కరీంనగర్ కళాభారతిలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి బండి సంజయ్ కుమార్ హాజరై విద్యార్థులకు టీ షర్టులు, బ్యాడ్జీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్ జిల్లాలోని అన్ని పాఠశాలల్లో విద్యార్థుల అభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన క్లబ్బుల విధానం ద్వారా విద్యార్థుల్లో లీడర్ షిప్, ప్రశ్నించే తత్వం పెరుగుతుందన్నారు. విద్యారంగ సమస్యలను వారు అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకుంటారని తెలిపారు.ఈకో క్లబ్ విధానం ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు,మార్కెటింగ్ పై విద్యార్థులకు అవగాహన వస్తుందని, తద్వారా వారు భవిష్యత్తులో రాణించే అవకాశం ఉందని తెలిపారు. డ్రగ్స్, ఆల్కహాల్ వంటి వాటికి దూరంగా ఉండాలని,భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని తెలిపారు.కరీంనగర్లో ఏర్పాటుచేసిన క్లబ్ ల విధానం రాష్ట్ర వ్యాప్తంగా స్ఫూర్తిదాయకమని, ఈ విధానాన్ని అన్ని పాఠశాలలో అమలు చేయాలని ముఖ్యమంత్రికి లేఖ రాస్తానని వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రోత్సహిస్తూ డ్రాపౌట్స్ ను తగ్గిస్తున్న జిల్లా కలెక్టర్ ను, విద్యాశాఖ అధికారులను అభినందించారు. విద్య, వైద్య అభివృద్ధికి ఎలాంటి సహకారం కావాలన్నా అందజేస్తామని, మరిన్ని సిఎస్ఆర్ నిధులను తెప్పించి అభివృద్ధికి ఉపయోగిస్తామని అన్నారు. ప్రతి ఏడాది తొమ్మిదో తరగతి విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లు అందజేస్తానని, ప్రతి సంవత్సరం 10వ తరగతి పరీక్ష ఫీజు తానే చెల్లిస్తానని వెల్లడించారు. అన్ని ప్రభుత్వ పాఠశాల లకు గ్యాస్ స్టవ్ లు, కుక్కర్లు అందజేస్తామని అన్నారు. విద్యారంగ అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో ముందుకు వెళుతున్న జిల్లా కలెక్టర్ ను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని తెలిపారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రతి క్లబ్ విద్యార్థికి ప్రత్యేక బాధ్యత ఉందని తెలిపారు. స్నేహిత క్లబ్ ద్వారా బాలికల అభివృద్ధి, లైంగిక వేధింపుల నిర్మూలనకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తద్వారా తమకు జరిగిన వేధింపులపై నిర్భయంగా విద్యార్థులు ఫిర్యాదు చేసే స్థాయికి వచ్చారన్నారు. సైన్స్ పై అవగాహన కోసం ఈకో క్లబ్ ఏర్పాటు చేశామని, విటమిన్ గార్డెన్ ల ద్వారా వ్యవసాయం, ఉత్పత్తి, మార్కెటింగ్ మంటి వాటిపై అవగాహన తెప్పిస్తున్నామని తెలిపారు. క్రీడారంగ అభివృద్ధికి స్పోర్ట్స్ క్లబ్, మాదకద్రవ్యాల నిరోధానికి కాన్షియస్నెస్ క్లబ్బులు ఎంతగానో దోహదం చేస్తున్నాయని వెల్లడించారు. ఇంగ్లీష్ భాషతో పాటు పలు భాషల్లో పట్టుకోసం లిటరల్లీ లాంథర్న్ క్లబ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. తద్వారా టెడ్ టాక్స్ షోలో జిల్లాకు చెందిన 14 మంది అంతర్జాతీయ న్యూయార్క్ వేదికపై నిలిచారని అన్నారు. కేంద్ర మంత్రి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీ, ఎల్పిజి కనెక్షన్లు, పరీక్ష ఫీజు చెల్లింపు ద్వారా విద్యార్థులు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వినూత్నంగా చేపట్టిన ఈ 5 క్లబ్బులను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు రాణించాలని అన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని మొదటి తరగతిలో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమురయ్య మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు. క్రీడారంగంలో మంచి అవకాశాలు ఉన్నాయని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో కేంద్రమంత్రి, జిల్లా కలెక్టర్ కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఈఓ మొండయ్య,విద్యాశాఖ కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, అశోక్ రెడ్డి,కృపారాణి, ఎంఈఓలు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# అంగన్వాడి సెంటర్‌ను పట్టించుకోని పర్యవేక్షణ అధికారి

### 6 నెలలు నుండి కన్నెత్తి చూడని సూపర్ వైజర్
### 10 రోజుల నుండి కోడిగుడ్ల సరఫరా నిలిపివేత

**మంథని రూరల్ ప్రభాతవార్త:** కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చిన్నారులకు, తల్లులకు గర్భిణీలకు, పౌష్టికాహారాన్ని అందిస్తూ చిన్నారులకు విద్యా బుద్ధులు నేర్పించాల్సిన అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించాల్సిన సూపర్వైజర్ ఆరు నెలల నుండి సందర్శించక పోవడం పట్ల ప్రభుత్వ ఉద్దేశం నెరవేరటం లేదు. మంథని మండలం గుంజపడుగు గ్రామానికి చెందిన 4వ అంగన్వాడి సెంటర్లో గత పది రోజుల నుండి కోడిగుడ్ల సరఫరా నిలిచిపోయిన సంబంధించిన అధికారి పట్టించుకోవడం లేదు. ఈ కేంద్రాన్ని జూన్ 12వ తేదీన సంబంధిత సూపర్వైజర్ సందర్శించారు. తర్వాత దాదాపు 6 నెలల పాటు ఈ కేంద్రాన్ని సూపర్వైజర్ సందర్శించక పోవడంతో ఇక్కడ సమస్యలను ఎవరితో చెప్పుకోవాలి తెలియక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. ఈ అంగన్వాడి కేంద్రం టీచర్ స్వరూప తన పాఠశాలకు వచ్చే ఫ్రీ స్కూల్ విద్యార్థులతో పాటు, తల్లులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారు. అద్దె ఇంటిలో పాఠశాల నిర్వహిస్తున్న టీచర్ పాఠశాల పరిసరాలను అందంగా తీర్చిదిద్దారు. అంగన్వాడి పాఠశాల నిర్వహణ లో అదేవిధంగా పౌష్టికాహార పంపిణీ ఏ విధంగా చేయాలో వివిధ చార్టుల ద్వారా వివరంగా ఏర్పాటు చేశారు. తమ కేంద్రానికి వచ్చే విద్యార్థులకు తల్లులకు పౌష్టికాహారాన్ని క్రమం తప్పకుండా అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమకు ఆరు నెలల నుండి ఇంటి అద్దె, గ్యాస్ డబ్బులు రావటం లేదని దీనితో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. అదేవిధంగా గత పది రోజులు నుండి కోడిగుడ్లను ఇవ్వటం లేదని తెలిపారు. తమ పాఠశాలకు కోడిగుడ్ల సరఫరాను నిలిపివేశారని ఈ విషయం తన పై అధికారికి తెలిపినను ఇంతవరకు కోడిగుడ్ల సరఫరా కావడం లేదని తెలిపారు. ఇదిలా ఉండగా ప్రతినెలా రెండుసార్లు తన పరిధిలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాల్సిన సూపర్వైజర్ గత ఆరు నెలల నుండి ఈ పాఠశాలను కన్నెత్తి కూడా చూడకపోవడం విశేషం. సదరు సూపర్వైజర్ తనకు రెండు సెక్టార్లు ఇన్చార్జి ఉన్నాయని చెప్పుతూ రెండు సెట్టర్ల పరిధిలోని అంగన్వాడి సెంటర్లకు న్యాయం చేయడం లేదని పర్యవేక్షణ చేయటం లేదని పనులు ఆరోపణలు ఉన్నాయి. సూపర్వైజర్ తన పరిధిలోని అంగన్వాడి సెంటర్ కు కోడిగుడ్ల సరఫరా నిలిచిపోయిన పట్టించుకోకపోవడం ఎంత వరకు సమంజసం అని పలువురు పేర్కొన్నారు. ఈ విషయం పైన జిల్లా అధికారి స్పందించి విధుల పట్ల నిరక్ష్యంల వహిస్తున్న సదరు సూపర్వైజర్ పైన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు, తల్లులకు, గర్భిణీలకు పౌష్టికాహారం అందించడంలో నిరక్ష్యంల వహిస్తున్న సూపర్వైజర్ పైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

### ఆలస్యంగా వెలుగులోకి

# డిపాజిట్ నిధుల స్వాహా...?

### విచారణ చేపట్టిన ఉన్నతాధికారులు

**కోరుట్ల, ప్రభాతవార్త :** కోరుట్లలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో కాషన్ మనీ డిపాజిట్ నిధులు స్వాహ అయిన ఘటన ఆలస్యంగా వెలుగు వచ్చింది. ప్రభుత్వ కళాశాలలో విద్యార్థుల నుంచి ఫీజుల రూపంలో సుమారు 30 సంవత్సరాల నుండి సేకరించిన రూ.17 లక్షల సీఎండీ నిధులు కళాశాలకు చెందిన బ్యాంక్ అకౌంట్లో డిపాజిట్ చేశారు. ఈ నిధులను కాలేజీ నిర్వహణ, ల్యాబ్, శానిటేషన్ ఇత్రరాత్ర ఖర్చుల కోసం వినియోగించేందుకు అవకాశం ఉండగా, ఈ నిధులను కళాశాల ఇంచార్జిగా బాధ్యతలు తీసుకున్న ప్రిన్సిపాల్ వ్యక్తిగత అవసరాల కోసం వాడుకున్నట్లు తెలుస్తుంది..?. పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ గౌసూర్ రహ్మన్ అమెరికాలో ఉంటున్న తన కూతురు వద్దకు సెలవుపై వెళ్లారు. 2025 జూలై 11 నుంచి అక్టోబర్ 25 వరకు ఉన్నతాధికారుల ఆదేశాలతో ఇంచార్జి ప్రిన్సిపల్గా ఇమ్రానాఖాన్ అనే హిందీ లెక్చరర్ బాధ్యతలు తీసుకున్నాడు. ఇంచార్జి ప్రిన్సిపల్గా ఉన్న అతను విడతల వారిగా కళాశాల అకౌంట్లో ఉన్న రూ. 17 లక్షల నిధులను వ్యక్తిగత అవసరాల కోసం డ్రా చేశాడు. విదేశాల నుంచి తిరిగి వచ్చిన ప్రిన్సిపల్ చార్జి తీసుకునే సమయంలో బ్యాంక్ అకౌంట్కు సంబంధించిన వివరాలు స్టేట్మెంట్ తీసుకున్నారు. బ్యాంకులో డిపాజిట్ చేసిన నిధులు గల్లంతైన విషయాన్ని గమనించి ఇంచార్జి ప్రిన్సిపల్ ను నిలదీశాడు. దీంతో వ్యక్తిగత అవసరాల కోసం తానే నిధులు వాడుకున్నట్లు ఒప్పుకోవడంతో ప్రిన్సిపల్ జిల్లా ఇంటర్మీడియట్ అధికారికి నిధుల పక్కదారిపై ఫిర్యాదు చేశారు. కళాశాలకు వచ్చిన డీఐఈవో ఇంచార్జి ప్రిన్సిపల్కు నోటీసులు జారీ చేశారు. నిధుల స్వాహ వ్యవహారంపై విచారణ జరిపి ఆర్జేడీ, కమిషనర్లకు నివేదిక అందించారు. కాగా ఈ నిధుల్లో రూ. 3 లక్షలు మళ్లీ కాలేజీ అకౌంట్లో ఇంచార్జి ప్రిన్సిపల్ డిపాజిట్ చేశాడు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై తగు చర్యలు తీసుకోవాలని కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు కోరుతున్నారు.

# హలో మాల.. చలో ఢిల్లీ

**రాజ్యాంగ హక్కుల సాధన దళితుల ఐక్యత సభ**

**విజయవంతం చేద్దాం : జాతీయ మాల మహానాడు**

కోనరావుపేట ప్రభాతవార్త:



రాజ్యాంగ హక్కుల సాధన కోసం నవంబర్ 26 న హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జాతీయ మాల మహానాడు రాజన్న సిరిసిల్లా జిల్లా అధ్యక్షులు నీరటిశ్రీనివాస్ అన్నారు. మాలల ఐక్యవేదిక అధ్యక్షులు తుంగ శివరాజ్ ఉపాధ్యక్షులు, జక్కుల యాదగిరి సోమవారం కోనరావుపేట మండల అధ్యక్షులు, మందాల శ్రీనివాస్, ఆధ్వర్యంలో మండల, కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో హలో మాల చలో ఢిల్లీ రాజ్యాంగ హక్కుల సాధన సభ కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు మాలల రాజ్యాంగ హక్కుల సాధన కోసం హలో మాల చలో ఢిల్లీ కార్యక్రమం నవంబర్ 26న నిర్వహించడం జరుగుతుందన్నారు.మాలలపై జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ ,రాజ్యాంగ విరుద్ధంగా జీవో 99 రోస్టర్ విధానాన్ని తిరిగి పునః సమీక్షి ంచాలని, అలాగే ఎస్సీ రిజర్వేషన్ 15 నుంచి 20 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు. నూతన పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని, భారత కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ చిత్రం ముద్రించాలని పేర్కొన్నారు. అలాగే దేశంలో ఎస్సీ, ఎస్టీల పై జరుగుతున్న దాడులను అరికట్టడానికి ప్రత్యేక చట్టం తీసుకురావాలని, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టంలో 41 సిఆర్పి సెక్షన్ ద్వారా నిందితులను అరెస్టు చేసే అవకాశం లేకుండా పోతుందని, వెంటనే 41 సిఆర్పి సెక్షన్ రద్దు చేయాలన్నారు.ఇలాంటి 12 అంశాలతో కూడిన డిమాండ్లతో చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్, మంగ కిరణ్, ఉపాధ్యక్షులు, కిషోర్ మూలే కోనరావుపేట మండల ఉపాధ్యక్షులు ఎడ్ల సుధాకర్, మాదాసు భూమయ్య కార్యదర్శి కురేరు బాబు, ప్రధాన కార్యదర్శి, నక్క పర్శరాములు, కోశాధికారి ఎరవెల్లి ప్రసాద్, గౌరవ సలహాధారు, కులేరు చంద్రయ్య, చందుర్తి మండల అధ్యక్షులు ఆశీనిపర్తి యేసుకుమార్,భూడిద శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

**మరో ఇద్దరికి తీవ్ర గాయాలు**

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ తిమ్మాపూర్ గ్రామ శివారులోని నల్లగుట్ట వద్ద ఆదివారం అర్ధరాత్రి ద్విచక్ర వాహనాని స్విఫ్ట్ డిజైర్ కారు ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై వెనక కూర్చున్న గొల్లపల్లి మండలం శేఖల్ల గ్రామానికి చెందిన బంక అరుణ్ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందగా బైక్ నడుపుతున్న అజయ్,విష్ణులకు కాళ్లు చేతులకు తీవ్ర గాయాలవడంతో, జగిత్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి,అక్కడి నుండి మెరుగైన చికిత్స కోసం కరీంనగర్ కి తరలించారు అనే ఫిర్యాదుతో జగిత్యాల రూరల్ పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## ఇద్దరికి వెలుగులు ప్రసాదించిన నేత్రదాత

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొమిరె గ్రామస్తుడైన కొత్తరెడ్డి మల్లారెడ్డి మరణించగా నేత్రదానంపై సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి అవగాహన కల్పించగా వారు ఒప్పుకోవడంతో ఎల్విపి టెక్నీషియన్ గాజుల సతీష్ ఆధ్వర్యంలో కార్నియాలు సేకరించి,ఐ బ్యాంక్ కు పంపారు ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుమారుడు కోడలు కొత్త రెడ్డి స్వరూప రాజిరెడ్డి, కుమార్తెలు అల్లుండ్లు సంది సరోజన శ్రీనివాస రెడ్డి, గుర్రాల విజయ రత్నాకర్ రెడ్డి, అలాగే కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గోలి లింగారెడ్డి సూత్రాల రవి లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ప్రచార కార్యదర్శి వాసు, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్ ధన్యవాదాలు తెలిపారు.

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినం వేడుకలు

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని కొలనూర్ రైల్వే గేట్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువ నాయకులు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ నవీన్ అన్న గెలుపుతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించటానికి యువకులంతా ఉత్సాహంగా ఉన్నారని నవీన్ అన్న ఇంకా మరెన్నో ఉన్నత పదవులు పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ కుంచం మల్లయ్య గాజుల శివశంకర్ జంగం రాజ కొమురయ్య గంట రమేష్ బండారి చంద్రయ్య తొట్ల ఉదయ్ గోగు శ్రీనివాస్ జంగా తిరుపతి రెడ్డి గడ్డం వెంకటేష్ గాజుల వెంకటేష్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## రామగుండం అంజనాద్రి గుట్టపై కార్తీక వ్రతాలు-వనభోజనాలు నేడు

**గోదావరిఖని, ప్రభాత వార్త:**రామగుండం అంజనాద్రి గుట్టపై నిర్మాణంలో ఉన్న 108 అడుగుల పంచముఖ హనుమాన్ విగ్రహ ప్రాంతంలో బుధవారం ఉదయం 10 గంటల నుండి శ్రీ రామ-సీత-సత్యనారాయణ స్వామి వ్రతం, కార్తీక వనభోజనాలు జరగనున్నాయి.శ్రీ ధనుర్బాణ రామాంజనేయ స్వామి ట్రస్ట్ ఆధ్వర్యంలో, చీఫ్ ట్రస్టీ శ్రీమతి మనాలి ఠాకూర్ ఆహ్వానంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్యఅతిథిగా హాజరవుతారు.

## పెద్దపల్లిని అగ్రగామిగా నిలిపేలా అభివృద్ధి చేస్తున్నాం

**ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే**

పెద్దపల్లి, ప్రభాతవార్త:



రాష్ట్రంలో పెద్దపల్లిని అగ్రగామిగా నిలిపేలా అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లిలోని తెనుగువాడ మండల ప్రాథమిక పాఠశాలలో రూ.16 లక్షలతో తరగతి గదులు, పట్టణంలోని 24వ వార్డు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద రూ.14 లక్షలతో నూతన పబ్లిక్ టాయిలెట్స్, ఎల్లమ్మ గుండమ్మ చెరువు కట్ట మినీ ట్యాంక్ బండ్‌పైన రూ.13 లక్షలతో నూతన పబ్లిక్ టాయిలెట్స్, జూనియర్ కాలేజ్ మైదానంలో ఎస్‌డిఎఫ్ నిధులు రూ.2కోట్లతో తరగతి గదుల భవన నిర్మాణనికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో పట్టణంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ పెద్దపల్లిని ఆదర్శవంతంగా తయారు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఏఈ సతీష్, ఎంఈఓ సురేందర్, హెచ్ఎం శ్రీలత తదితరులున్నారు.

## కార్తీకమాస పర్వదినాల్లో మనాలి ఠాకూర్ పర్యటన

గోదావరిఖని, ప్రభాత వార్త:

రామగుండం 5వ డివిజన్ గంగనగర్‌లో కార్తీకమాసం సందర్భంగా జరగనున్న శ్రీ రామసహిత సత్యనారాయణ స్వామి వ్రతం, వనభోజనాల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సూచనలపై ఆయన భార్య మనాలి ఠాకూర్ విస్తృత పర్యటన నిర్వహించారు. మహిళలను ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి సాంప్రదాయ ఆహ్వానం పలికారు. కార్తీకమాసం భక్తి-శాంతికి ప్రతీకగా నిలుస్తుందని, కార్యక్రమాలలో కుటుంబాలతో కలిసి పాల్గొనాలని ఆమె కోరారు. పర్యటనలో స్థానిక నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో విద్యార్థి దుర్మరణం

తిమ్మాపూర్, ప్రభాత వార్త నవంబర్ 17:

తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీసమీపంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల వద్ద ప్రధాన రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో కళ్లెం శ్రీనివాస్ (18)అనే విద్యార్థి అక్కడికక్కడే మృతి. సోమవారం రామకృష్ణ కాలనీ గ్రామానికి చెందిన కళ్లెం శ్రీనివాస్ తబైక్ పై వెళ్తున్న క్రమంలో లారీ వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో అతని తల పగిలి తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతి దేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండి ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## భర్త వేదింపులు తాళలేక నిండు గర్బిణీ ఆత్మహత్య

**అదనపు కట్నం గురించి వేదించడమే కారణమని**

**మృతురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు..**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

అలారు ముద్దుగా పెంచుకున్న తన కూతురిని ఒక అయ్యకు ఇచ్చి ఆకాశమంత పందిళ్లు వేసి అంగరంగ వైభవంగా పెళ్లి చేసారు. అడిగినంత కట్నం, సామాగ్రి పెట్టి సాగనంపారు. కొద్ది రోజులకు తన కూతురు కడుపుతో ఉందని తెలిసి సంతోషించారు. అంతలోనే తన భర్త అదనపు కట్నం కావాలని వేదిస్తున్నాడని తట్టుకోలేక నిండు గర్బిణీ ఆత్మహత్య చేసుకున్న సంఘటన అందరిని కంటతడి పెట్టించింది. వివరాల్లోకి వెళ్తే.. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండలంలో మంత్రి ఉమా, కుమార్‌ల రెండోవడ కుమార్తె మల్లెబోయిన మౌనిక (22) గత సంవత్సరం డిసెంబర్ నెలలో భూపాలపల్లి జిల్లా ఘన్‌పూరం మండలం బుదారం గ్రామానికి చెందిన మల్లెబోయిన ప్రశాంత్‌తో వివాహం చేసారు. వివాహ సమయంలో అడిగిన కట్నం మేరకు రెండు గుంట భూమి, 8లక్షల నగదుతో బంగారం, సామాగ్రి అందించారు. గత కొంత కాలంగా మృతురాలు మౌనిక భర్త ప్రశాంత్, అత్తమామలు మల్లెబోయిన నరుసమ్మ, సంపత్‌లు మోటర్ సైకిల్ పేరుతో అదనపు కట్నం కోసం శారీరకంగా, మానసికంగా వేదించారని, భరించలేకనే ఉరి వేసుకుని ఆత్మహత్య పాల్పడిందని మృతురాలి తల్లి మంత్రి ఉమా ఇల్లందకుంట పోలీసులకు ఫిర్యాదు చేసింది. మృతురాలు ప్రస్తుతం ఏడు నెలల గర్బిణీ అని ఫిర్యాదులో తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఫోక్సో కేసు వ్యక్తి అరెస్ట్ రిమాండ్

సారంగాపూర్ ప్రభాత వార్త:

జిల్లా లో ని ఓ గ్రామానికి చెందిన ఏడేళ్ల బాలికపై లైంగికదాడి చేసిన కేసులో ఆదివారం సీహెచ్ బాపు అనే వ్యక్తిపై జగిత్యాల రూరల్ సీఐ సుధాకర్ పోక్సో కేసు నమోదు చేసి, రిమాండ్కు తరలించినట్లు ఎస్ఐ గీత తెలిపారు. శనివారం సాయంత్రం బాలిక తన ఇంటి ముందు ఆడుకుంటుండగా ఎవరూ లేని సమయంలో బాపు బాలికను తీసుకెళ్లి లైంగికదాడి చేశాడని పేర్కొన్నారు. తర్వాత గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారని, ఈ మేరకు ఆదివారం నిందితుడిపై పోక్సో కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ,రిమాండ్ కు తరలించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు

## భీమారం మండల వ్యాప్తంగా బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన

**భీమారం, ప్రభాతవార్త:**

బాల్యవివాహాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యంగా, 'బేటి బచావో – బేటి పడావో' కార్యక్రమం భాగంగా భీమారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని మోత్కురావుపేట, రాజలింగంపేట్, పసునూరు, దేశాయిపేట, మన్నెగూడెం, గోవిందారం, లింగంపేట గ్రామ పాఠశాలలను సందర్శించారు. విద్యార్థులు, గ్రామ ప్రజలకు బాల్యవివాహాల దుష్పరిణామాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. అమ్మాయిల వివాహ వయస్సు తప్పనిసరిగా 18, అబ్బాయిలది 21 సంవత్సరాలు నిండిన తరువాతే వివాహం జరగాలని అధికారులు స్పష్టం చేశారు. చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వివాహం నిర్వహించిన వారి తో పాటు, హాజరైన ప్రతీ ఒక్కరికీ రెండు సంవత్సరాల జైలు శిక్ష, రూ. లక్ష జరిమానా విధించే అవకాశం ఉంటుందని తెలిపారు. బాల్యవివాహాలు చిన్నారుల భవిష్యత్తును దెబ్బతీస్తాయని, ఆరోగ్య సమస్యలు, కుటుంబ ఇబ్బందులు, విద్యా అంతరాయం వంటి అనేక సమస్యలకు కారణ మవుతాయని విద్యార్థులకు వివరించారు. ఏదైనా ఇబ్బందికర పరిస్థితి



ఎదురైనప్పుడు వెంటనే హెల్ప్‌లైన్‌లను సంప్రదించాలని చెప్పి, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సమాచారం స్టిక్కర్లు అంటించారు. ముఖ్యమైన హెల్ప్‌లైన్ నెంబర్లు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, మహిళా హెల్ప్ లైన్ 181, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ 1930, దివ్యాంగుల !! వయోవృద్ధుల టోల్ ఫ్రీ 14567 ఇవి ప్రజలందరూ గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్లు షైనీ, భాగ్యలక్ష్మి, స్వప్న, సఖి కేంద్రం ప్రతినిధులు గౌతమి, శారద, చైల్డ్ లైన్ కోఆర్డినేటర్ శ్రావణ్ సర్, సహాయ ఎన్జీవో శ్యామల, లతతో పాటు పంచాయతీ కార్యదర్శులు, కారోబార్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు, వీఓఏలు హెల్త్ సూపర్వైజర్లు, గ్రామస్తులు, విద్యార్థులు, పలు గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్లలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ, మండలనికి చెందిన లబ్ధిదారులకు మొత్తం రూ. 7లక్షల98వేల విలువ గల 35 సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ మాట్లాడు కే.సీ.ఆర్ గారి సంకల్పంతో తెలంగాణలో జరిగిన విప్లవాత్మక మార్పులు ఈరోజు ప్రతి ఇంటికీ చేరినాయన్నారు. కే.సీ.ఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పేద ప్రజల జీవన ప్రమాణాలను మార్చే పథకాలను ప్రవేశపెట్టింది బీఆర్ఎస్ ప్రభుత్వమే అని గుర్తుచేశారు. మాత–శిశు మరణాలను తగ్గించడానికి పౌష్టికాహార కిట్లు ప్రవేశపెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శ మన్నారు. ఆ పథకాన్ని ఇప్పుడు ప్రభుత్వం నిలిపివేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ ఇచ్చిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని స్పష్టం చేశారు. తాగునీటి కోసం మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి మంచి నీరు అందింది బీఆర్ఎస్ పాలన వల్లేనని గుర్తు చేశారు. బీఆర్ఎస్ హయాంలో తెలంగాణ జీడీపీ దేశంలో అగ్ర స్థానానికి చేరిందని, అభివృద్ధి దిశగా రాష్ట్రాన్ని ముందుకు నడిపింది కే.సీ.ఆర్ గారి నాయకత్వమేనని అన్నారు. తెలంగాణలో ప్రభుత్వ పాఠ శాలల రూపు రేఖలను మార్చిన రెసిడెన్షియల్ స్కూళ్లు, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటైన 200 మైనారిటీ గురుకులాలు బీఆర్ఎస్ హయాంలోనే స్థాపించబడ్డాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆరెస్ మండల అధ్యక్షుడు దారిశెట్టి రాజేష్, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు పిఆర్బియం విద్యార్థి ధనుష్ ఎంపిక

**కోరుట్ల, ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఖోఖో పోటీలలో పిఆర్బియం జూనియర్ కాలేజ్ కు ప్రాతినిధ్యం వహించిన విద్యార్థి జి. ధనుష్ అసాధారణ ప్రతిభను ప్రదర్శించి మొదటి బహుమతి సాధించాడు. అత్యుత్తమ శైలి, చురుకుదనం మరియు క్రీడాస్ఫూర్తితో అందర్నీ ఆకట్టుకున్న ధనుష్, ఈ విజయంతో జిల్లా చాంపియన్‌షిప్‌ను తన ఖాతాలో వేసుకొని, రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొనే అర్హతను సంపాదించాడు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ పోతాని ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ధనుష్ సాధించిన ఈ విజయం విద్యార్థుల్లో ఉన్న క్రీడా ప్రతిభకు నిదర్శనమని, చదువుతో పాటు క్రీడల్లో కూడా సమానంగా రాణించాలని ప్రోత్సహించారు. విద్యార్థులకు సమగ్ర అభివృద్ధి కల్పించడమే కళాశాల లక్ష్యమని, ఈ తరహా విజయాలు సంస్థ ప్రతిష్టను మరింత పెంచుతాయని పేర్కొన్నారు.




అనంతరం విద్యార్థి ధనుష్‌కు సన్మానం చేసి, అతని తల్లిదండ్రులను అభి నందించారు. భవిష్యత్తులో కూడా రాష్ట్ర, జాతీయ స్థాయిలో విజయాలను సాధించాలని కళాశాల సిబ్బంది, విద్యార్థులు ధనుష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకర చెట్ల తొలగింపు

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలంలోని రంగాపూర్ గ్రామంలోని వరద కాలువ బ్రిడ్జి సమీప మలుపు వద్ద వాహనదారులకు ప్రమాదకరంగా మారిన చెట్లు, పిచ్చిమొక్కలను సంబంధిత విభాగం ఫీల్డ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో తొలగించారు. రహదారి ప్రక్కన పెరిగిన మొక్కలు డ్రైవర్లకు కనిపించే దూరాన్ని తగ్గించడంతో తరచూ ప్రమాదాలు సంభవించే పరిస్థితి నెలకొన్న నేపథ్యంలో ఈ చర్య చేపట్టారు. తొలగింపు పనులను మేడిపల్లి ఎస్ఐ శ్రీధర్ రెడ్డి ప్రత్యక్షంగా పరిశీలించి తగిన సూచనలు చేశారు. రహదారి సురక్షిత మార్గం కావాలంటే ఇలాంటి సంరక్షణ చర్యలు సమయానుకూలంగా నిర్వహించడం అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామ పోలీస్ ఆఫీసర్ సత్తయ్య మాట్లాడుతూ ప్రమాదకర మలుపు వద్ద వాహనదారులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అధిక వేగంతో ప్రయాణించడం నివారించాలని సూచించారు. చెట్ల తొలగింపుతో ప్రమాదాలు తగ్గే అవకాశమున్నప్పటికీ, డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ చర్యతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తూ, రాబోయే రోజులలో మరిన్ని రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## హుజురాబాద్ నుండి శబరిమలకు ఆర్టీసి బస్సు సౌకర్యం

**జమ్మికుంటహుజురాబాద్, ప్రభాత వార్త:** అయ్యప్ప స్వామి భక్తుల సౌకర్యార్థం హుజురాబాద్ పట్టణం నుండి శబరిమలకు హుజురాబాద్ ఆర్టీసి డిపో సూపర్ లగ్జరీ బస్సు ను ఏర్పాటు చేసిందని హుజురాబాద్ డిఎం అమర్నాథ్ అన్నారు. జనవరి 1న రెండు గంటలకు హుజురాబాద్ నుండి ప్రారంభమై కాణిపాకం, గోల్డెన్ టెంపుల్, కంచి కామాక్షి, అరుణాచలం, మధురై, శబరిమల పలని, శ్రీకాళహస్తి లకు వెళ్తుందని ఆయన అన్నారు. ఒకరికి 7,500 రూపాయల టికెట్ చార్జీ తీసుకోవడం జరుగుతుందని, బుక్ చేసుకునేవారు 9959225924 నెంబర్ కు ఫోన్ చేయాలని ఆయన అన్నారు.




## విద్యార్థులకు ఉచిత దుస్తుల పంపిణీ

**భీమారం, ప్రభాతవార్త :**



భీమారం మండలంలోని ఒడ్యాడ్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంక్షేమార్థం దాతలు ముందుకు వచ్చి సేవాభావాన్ని చాటుకున్నారు. పాఠశాలలో చదువుతున్న సుమారు 50 మంది విద్యార్థులకు దాతలు బుడత ప్రమోద్, సూర శేఖర్ కలిసి సుమారు రూ. 15వేల విలువగల కొత్త దుస్తులను సోమవారం ఉచితంగా పంపిణీ చేశారు. మండల విద్యాధికారి వై. మధుసూదన్ రెడ్డి విద్యార్థులకు దుస్తులను ప్రత్యక్షంగా అందజేశారు. అదనంగా పాఠశాల అవసరాల కోసం సూర శేఖర్ రూ.7వేల విలువైన ఆటోమేటిక్ బెల్లు కూడా పాఠశాలకి విరాళంగా అందించి తన సేవాభావాన్ని చూపించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాలలు అభివృద్ధి చెందు తాయని, విద్యార్థుల అవసరాలను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం ప్రశంసనీయమైన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీ. రాకేష్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరమణ, ఉపాధ్యాయులు, దాతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులు ఆయిల్ పామ్ తోటలలో మొగ్గు చూపించాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



ఖరీఫ్ సీజన్ వేసిన పంటలన్నీ దాదాపుగా కోతకు వస్తున్న తరుణంలో రైతులు ఆదాయాన్నిచ్చే ఆయిల్ పాం పంట వైపు మొగ్గు చూపించాలని మండల వ్యవసాయ అధికారి ఎండి షాహిద్ అలీ రైతులను కోరారు. ఆయిల్ ఫామ్ రైతులకు తుఫాను వడగండ్లు దొంగలు అడవి పందులు కోతుల తో భయం లేకుండా నికరాదాయం ఇతర పంటలతో ఎక్కువ సంపాదించ వచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో వల్లంపల్లి సొసైటీ పరిధిలో వ్యవసాయ, కోఆపరేటివ్, హార్టికల్చర్ శాఖల అధికారులు, ఏఈఓ లు రాధ , మంజుల, వల్లంపల్లి ప్యాక్స్ సెక్రటరీ గోపి, హార్టికల్చర్ అధికారి అనిల్, ఎఫ్పిఓ వల్లంపల్లి సెక్రటరీ మధు, రైతులు పాల్గొన్నారు.

## సర్వపూర్ లో వ్యక్తి అదృశ్యంపై కేసు నమోదు



**మల్యాల,ప్రభాతవార్త :** మండలంలోని సర్వాపురం గ్రామానికి చెందిన బొద్దుల లక్ష్మీనారాయణ (58) ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుండి బయటకు వెళ్లి రాత్రి అయిన తిరిగి ఇంటికి రాలేదని, అతని గురించి ఎంత వెతికిన ఆచూకీ దొరకలేదని, అట్టి వ్యక్తి ఇంటి నుండి బయటకు వెళ్ళినప్పుడు గోధుమ రంగు చొక్కా ధరించి ఉన్నాడని, 5,5 ఎత్తు కలిగి చామన చాయ రంగులో ఉంటాడని సదరు వ్యక్తి సోదరుడు మల్లేశం సోమవారం ఫిర్యాదు చేసినట్లు మల్యాల ఎస్ఐ నరేష్ కుమార్ తెలిపారు, ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు,

# ఆయిల్ పామ్‌లో అధిక లాభాలు

**పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఆయిల్ పామ్‌లో అధిక లాభాలు సాధించవచ్చని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. పెద్దపల్లి మండలం అప్పన్న పేట సింగిల్ విండో ఆధ్వర్యంలో సోమవారం సహకార వారోత్స వాలను పురస్కరించుకొని ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ తరచూ వడ్ల సాగు వల్ల రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారం దెబ్బతింటున్నదని చెప్పారు. పంటల మార్పిడి వల్ల భూములు సాదు భూములుగా మారే అవకాశం లేదన్నారు. ఇందులో భాగంగా ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ అనంతరం సుదీర్ఘ కాలం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, విపరీతమైన లాభాలు వస్తాయని తెలిపారు. ఫామ్ ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేవిధంగా రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి



వైపరీత్యాల నుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుందని చెప్పారు. రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియా, నానో డీఏపీ వాడాలని ఆయన రైతులకు పిలుపునిచ్చారు. కటింగ్ లేకుండా వడ్ల కొనుగోలు చేసిన ఘనత తమకే దక్కుతుందన్నారు. తదుపరి పెద్దపల్లి మండలంలోని అందుగులపల్లి, దేవునిపల్లి, రంగాపూర్ గ్రామాల్లో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులున్నారు.

## మద్యం షాపును మార్చాలని కలెక్టర్ కు వినతి

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండల కేంద్రంలో న్యాయస్థానం, ప్రభుత్వ కార్యాలయాలు, కస్తూరిబా పాఠశాల సమీపంలో ఉన్న మద్యం షాపును అక్కడినుండి తరలించి ప్రజలకు,ప్రభుత్వ అధికారులకు, విద్యార్థులకు ఇబ్బంది కలగ కుండా చూడాలని ఓదెల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మంద కొమురయ్య ముదిరాజ్ సోమవారం అడిషనల్ కలెక్టర్ కు, ఎక్సైజ్ సీఐ గురునాథ్ రాథోడ్ కు వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మంద కొమురయ్య మీడియాతో మాట్లాడుతూ ఓదెల లో న్యాయస్థానం, తాసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ కార్యాలయం ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల మండల ఐకెపి కార్యాలయం విద్యా వనరుల కార్యాలయం కస్తూరిబా బాలికల పాఠశాల ఇటీవల నూతనంగా వచ్చిన న్యాయస్థానం సమీపంలో ఉన్న మద్యం షాపు వల్ల ప్రజలు కస్తూర్బా పాఠశాల మోడల్ స్కూల్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అలాగే ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అదే కాకుండా రహదారిపై సాయంకాలమైతే విపరీతంగా జనాలు ఉండడంతో వాహనదారులు కార్యాలయాలకు వెళ్లే ప్రజలు విద్యార్థి విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ఈ మద్యం షాపులు జనావాసాల మధ్య అలాగే ప్రభుత్వ కార్యాలయాల సమీపంలో ఉండడం ఏమిటని కొన్ని విమర్శలు ఉన్నాయి అనేకసార్లు మద్యం సేవించి ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి అధికారులతో తగాదాలకు దిగుతున్నారని అంతేకాకుండా న్యాయస్థానం కు అతి సమీపంలో ఉండడం మంచిది కాదని అత్యంత న్యాయస్థానం సమీపంలో ఇలాంటి మద్యం షాపు ఉండడం ఎంతవరకు సమంజసం అని వెంటనే దీనిపై చర్యలు తీసుకొని మద్యం దుకాణాన్ని వేరే స్థలానికి మార్చి ప్రజలకు ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న అధికారులకు పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులకు ఇబ్బంది కలగకుండా చూడాలని కలెక్టర్ ను, ఎక్సైజ్ సీఐ గుర్నాథ్ రాథోడ్ ను కోరినట్లు చెప్పారు ఈ సందర్భంగా అధికారులు స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారని అన్నారు ఈ కార్యక్రమంలో ఓదెల మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షులు మంద కొమరయ్య ముదిరాజ్ తోపాటు కార్యదర్శి సురేష్ బాబు ముదిరాజ్ పాల్గొన్నారు



## శివుడు ప్రేమ స్వరూపుడు

- ధర్మాన్ని ఆచరిద్దాం... దైవాన్ని ఆశ్రయిద్దాం...
- అమ్మవారు ఉపాసన పొందిన శక్తిపీఠం వేములవాడ
- శ్రీవిద్య స్వరూపాలన్ని గుప్త రూపంలో ఉండే మహాక్షేత్రం
- శివకారుణ్య ప్రవచనాలు చెప్పిన బ్రహ్మశ్రీ షణ్ముక శర్మ

**వేములవాడ, ప్రభాతవార్త:**



శివుడు ప్రేమ స్వరూపడని, బ్రహ్మశ్రీ సామవేదం షణ్ముక శర్మ అన్నారు. వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయాన్ని సోమవారం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భీమేశ్వర సదనంలో ఏర్పాటు చేసిన కారుణ్య ప్రవచనాలలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా షణ్ముఖ శర్మ మాట్లాడుతూ ఎంతో చారిత్రకమైన విలువ వేములవాడలో ఉందన్నారు. సంస్కార వంతులైన ఈటగా రమాదేవి ఉండటం ఎంతో గర్వకారణం అని తెలిపారు. భగవంతుడు అంటే కార్యకారుణ్య స్వరూపడని చెప్పారు. దీపాన్ని చూస్తే కాంతి ఎలా కనిపిస్తుందో శివుని చూస్తే కారుణ్యం లభిస్తుందన్నారు. ఈశ్వరుడు ఆనంద స్వరూపడని, శివునికి మరోపేరు రుద్ర అన్నారు. ప్రార్థించే వాడు భక్తుడు వారి కారుణ్యాన్ని గురిస్తాడు భక్తి లేని వారిని గుర్తించడని మాట్లాడారు. పంచభూతాలను సృష్టించిన వాడు ఈశ్వరుడని, అందులో దైవత్వం ఉందన్నారు. శివుడు ఎనిమిది మూర్తులుగా ఉంటూ మనలను రక్షిస్తున్నాడని చెప్పారు. సమస్త ప్రపంచాన్ని శాసించేవాడు భీమేశ్వరుడు అన్నారు. రాజరాజేశ్వరుడు రాజరాజేశ్వరీ దేవి అనే పేరు ఉండటం చేతనే మహా శ్రీవిద్య క్షేత్రంగా వేములవాడ ఉందన్నారు. ఈ క్షేత్రంలో అమ్మవారు ఉపాసన పొందడంతోనే శక్తిపీఠంగా పేరొందిందని చెప్పారు. సూర్య భగవానుడు వచ్చి శివారాధన చేసిన చోటు అదేవిధంగా శ్రీవిద్య స్వరూపాలన్ని గుప్త రూపంలో ఈ మహాక్షేత్రంలో ఉంటాయన్నారు. ధర్మాన్ని ఆచరిద్దాం, దైవాన్ని ఆశ్రయిద్దామని భక్తులతో పలికించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణోత్తములు, భక్తులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను వేదిస్తున్న కొడుకులు

**ఎస్పీ, ఆర్డీవో లకు ఫిర్యాదులు**

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**

కడుపున పుట్టిన పిల్లలే వృద్ధాప్యంలో ఉన్న తల్లి దండ్రులను వేధింపులకు గురిచేస్తూ, చంపుత మని బెదిరిస్తూ, చివరకు ఇంట్లోంచి గెంటి వేస్తున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామానికి చెందిన గుగ్గిళ్ల నర్సవ్వ( 80) అనే వృద్ధురాలిని ఆమె నడిపి కొడుకు, కోడలు తన స్వంత ఇంటి లోనుంచి కొట్టి గెంటి వేశారని, రాయికల్ మండలం చింతలూర్ కు చెందిన అనుపురం నాగయ్య, గంగవ్వ అనే వృద్ధ తల్లి దండ్రులను రెండో కుమారుడు పోషించకుండా తండ్రి పేరిట ఉన్న భూములను తన పేరిట పట్టా చేయాలని తరుచు గా దాడులు చేస్తున్నాడని సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ సాయంతో ఆర్డీవో మధుసూదన్ కు ఫిర్యాదు చేశారు. అనంతరం ఎస్పీ కార్యాలయంకు వెళ్లి ఫిర్యాదు చేశామని ఆ వృద్ధులు తెలిపారు. వారి వెంట సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్ రావు, గౌరి శెట్టి విశ్వ నాథం, రాధ, కరుణ తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికులపై మెడికల్ టెస్టుల భయం

**సరోజన మరణానికి యాజమాన్యం బాధ్యత వహించాలి**

**టీకేసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్**

**గోదావరిఖని, ప్రభాత వార్త:**



సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులు మెడికల్ టెస్టుల పేరుతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని తెలంగాణ కాంట్రాక్ట్ కార్మిక సంఘం (కాంగ్రెస్ అనుబంధం) రాష్ట్ర అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్ ఆరోపించారు. స్థానికంగా లభ్యమ వలసిన వైద్య సేవలను యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సరోజన మరణంతో విషు టించిన కుటుంబాన్ని సింగరేణి యాజమాన్యం అన్ని విధాలా ఆదుకోవాలని మద్దెల శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

## మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారా... లేక కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడా...

**బిజెపి నాయకులు తంగేడ రాజేశ్వర రావు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ప్రభుత్వ అధికారా... లేక కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడా... అని బిజెపి నాయకులు తంగేడ రాజేశ్వర రావు ప్రశ్నించారు. ఈ నెల 8న సిఎం రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు జన్మదినం సందర్భంగా ఫ్లెక్సీలను కాంగ్రెస్ పార్టీ వారు వారి జన్మదినంకు మూడు రోజుల ముందుగానే ఏర్పాటు చేయడం జరిగిందని, వాళ్ల జన్మదినం అయిపోయి రోజులు గడుస్తున్నా ఇప్పటికీ తీయడం లేదన్నారు. ఈ విషయమై పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు ఫోన్ చేయగా ఫ్లెక్సీలను తొలగిస్తామని చెప్పారని, కానీ ఇంతవరకు తొలగించలేదన్నారు. కాంగ్రెస్ వారు కట్టిన ఫ్లెక్సీలన్ని పెద్దపల్లి ప్రధాన కూడలి అయిన జెండా చౌరస్తా వద్ద సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్నాయని, అనుకోని సంఘటన ఏదైనా జరిగినప్పుడు సాక్ష్యంగా ఉండే సీసీ కెమెరాలకు అడ్డుగా ఉండటం వల్ల బాధ్యులు ఎవరు అవుతారని ప్రశ్నించారు. అదే ప్రతిపక్ష పార్టీల కార్యక్రమాలు ఉన్నప్పుడు గాని, ఇతర మతాల పండుగలు జరిగినప్పుడు గానీ పెట్టిన ఫ్లెక్సీలను అప్పటికప్పుడు తొలగిస్తారని, కానీ అధికార పార్టీకి కార్యకర్తలగా వ్యవహరిస్తున్న మున్సిపల్ కమిషనర్ మాత్రం ఎమ్మెల్యే, ముఖ్యమంత్రికి సంబంధించిన ఫ్లెక్సీలను తొలగించడం లేదన్నారు. అవసరమైతే కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను వారి మున్సిపల్ కార్యాలయం మొత్తం కూడా ఫ్లెక్సీలు కట్టించుకున్న, అవసరమైతే కమిషనర్ ఇంటి చుట్టు కట్టించుకున్న మాకేం అభ్యంతరం లేదని, కానీ ప్రజలకు ఇబ్బందిగా ఉన్న, సీసీ కెమెరాలకు అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు.

## బస్సు డ్రైవర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి

**గోదావరిఖని, ప్రభాత వార్త:**



ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థిని మేఘనపై జరిగిన ప్రమాదం పెద్ద దుమారమే రేపింది. బస్సు ఎక్కే సమయంలో డ్రైవర్ నిర్లక్ష్యంగా వాహనం వెనక్కి తీసేయడంతో విద్యార్థిని నేలకుపడటమే కాకుండా ఎడమచేయి తీవ్రంగా నుజ్జునుజ్జయ్యిందని విద్యార్థులు, ప్రత్యక్షసాక్షులు వాపోయారు.ఈ ఘటనపై ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "చేతి మీద ప్రజాప్రయాణాన్ని నడపడం ఏంటి? విద్యార్థిని ప్రాణాలతో ఆడుకున్నట్లు వ్యవహరించిన కరీంనగర్ డిపో-2 పల్లె వెలుగు బస్సు డ్రైవర్ నరేందర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి" అని డిమాండ్ చేశారు.మేఘన హెచ్ఈసీ ద్వితీయ సంవత్సరం చదువుతుండగా, కళాశాల ముగిసిన అనంతరం ఎఫ్‌సిఐ కాలనీకి బయలుదేరే సమయంలో ఘటన చోటుచేసుకుంది. "విద్యార్థులు బస్సు ఎక్కుతున్నా.. గమనించకుండా, దురుసుగా వెనక్కి బస్సు తీయడం వల్లే ప్రమాదం జరిగింది" అని అక్కడున్న విద్యార్థులు తెలిపారు.డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థిని తీవ్రంగా గాయపడిందని, ఆమెకు అత్యుత్తమ వైద్యం ప్రభుత్వమే అందించాలని ప్రీతం డిమాండ్ చేశారు. "మేఘన పూర్తిగా కోలుకునేంతవరకు డ్రైవర్ బాధ్యత వహించాలి. పైగా, ఘటనపై స్పందించకుండా దురుసుగా మాట్లాడిన గోదావరిఖని డిపో మేనేజర్‌పై కూడా చర్యలు తీసుకోవాలి" అని హెచ్చరించారు.బస్సు పాస్ ఉన్న విద్యార్థులను ఎక్కించకుండా డ్రైవర్లు, కండక్టర్లు తమ ఇష్టం వచ్చినట్లు ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు."విద్యార్థులు బస్సు ఎక్కేంత వరకు వేచి ఉండడం వారి కర్తవ్యమే. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధంగా ఉండాలి" అని ప్రీతం స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో గుండేటి తరుణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి వార్త

# ప్రచారాలు,మాటలకే పరిమితమైన కాంగ్రేస్ ప్రభుత్వం

**కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్.**

**మెట్ పల్లి,ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రేస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టడం లేదని, ప్రచారాలు,మాటలకే పరిమితం అయిందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో 66మంది కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ లబ్ధిదారులకు రూ.66,07,656/ల విలువ గల చెక్కులను,మెట్ పల్లి మండల,పట్టణానికి చెందిన 30 మంది లబ్ధిదారులకు రూ.6,98,000/ల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం లబ్ధిదారులకు అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ..కల్యాణ లక్ష్మి- షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన మాజీ మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సంకల్పం వల్లే లక్షలాది కుటుంబాలు లబ్ధి పొందు తున్నాయని పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో తులం బంగారం ఇస్తామని చెప్పి మాట తప్పిన సీఎం రేవంత్ రెడ్డి,ప్రజలకు ఇచ్చిన హామీలను ఏమీ



నెరవేర్చలేకపోయారని విమర్శించారు.ప్రజల కోసం కష్టపడే నాయకుడు ఒక్కరే కేసీఆర్ అని,బిఆర్ఎస్ పాలనలో వచ్చిన సంక్షేమ ఫలాలు ఇప్పటికీ ప్రజల జీవితాలను మార్చుతున్నాయని తెలిపారు.ఈకార్యక్రమంలో ఎంపీడీఓ సురేష్,ఆర్ ఐ ఉమేష్, మాజీ ఎంపీపీ మారు సాయిరెడ్డి,నాయకులు మొరపు తేజ,బంగారుకాళ్ళ కిషోర్,పీసు తిరుపతి రెడ్డి,డాకూరి వెంకటేష్,దుద్దుల తిరుపతి,తదితరులు పాల్గొన్నారు.

# నిధుల మంజూరుకు కృషి చేసిన జువ్వాడికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు

**మల్లాపూర్, ప్రభాతవార్త:**



మల్లాపూర్ ఎస్ ఆర్ ఎస్ పి కాలువ మరమ్మతులకు నిధుల కేటాయింపు కోసం కృషి చేసిన కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు కు మల్లాపూర్ కాంగ్రేస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. మల్లాపూర్ మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో సోమవారం పత్రిక విలేకరుల సమావేశంలో జిల్లా కిసాన్ సెల్ కాంగ్రేస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రేస్ నాయకులు జువ్వాడి నరసింగరావుకు మండలం కాంగ్రేస్ పార్టీ పక్షాన కాలువ మరమ్మత్తుల గురించి తెలియజేయడం జరిగిందన్నారు .వెంటనే నాయకుడు జువ్వడి నర్సింగరావు సంబంధించిన మంత్రితో ఈ విషయంతో చర్చించగా.. మంత్రి స్పందించి ఎస్సారెస్పీ డి 29 కెనాల్ కు రూ. 3 కోట్ల 13 లక్షల 50 వేల రూపాయలు మంజూరు పత్రాన్ని మాకు ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు . మా మండల ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన నాయకుడు జువ్వాడి నరసింగరావు,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి మండల ప్రజల పక్షాన మేము రుణపడి ఉంటామని, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీపీలు నల్ల రాజన్న, బద్దం నర్సా రెడ్డి,నాయకులు అ్నతడుపుల నర్సయ్య ,శ్రీనివాస్ రెడ్డి,గుండ రాజేందర్, నల్ల బాబురెడ్డి ,రాఘవులు, మాట్ల సోమయ్య, కిరణ్ ఎట్లా సురేష్, గడ్డం మైపాల్ రెడ్డి ,గడ్డం లక్పతి రెడ్డి ,దేవుడి లక్పతి,రాజేందర్ గౌడ్,బండారి రమేష్,ఎర్ర భూమయ్య, ఉప్పులూరి సురేష్,ఇసపెల్లి రాఘవులు,తదితరులు పాల్గొన్నారు.

# వాసవి ఆలయ పునర్నిర్మాణనికి భూమి పూజ

**మెట్ పల్లి కల్చరల్,ప్రభాత వార్త:**



పట్టణంలోని అంగడి బజార్ లో గల వాసవి మాత దేవాలయం పునర్నిర్మాణ ఆధునీకరణ కొరకు సోమవారం ఆర్య వైశ్య సంఘము అధ్యక్షులు రాంబాబు ఆద్వర్యం లో భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మారుతీ శర్మ, బాలకృష్ణ శర్మ ఆద్వర్యం లో పూజలు నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు రాంబాబు మాట్లా డుతూ ఎంతో పురాతన ఆలయం ఐన వాసవి మాతా ఆలయాన్ని పుణానిర్మనం చేస్తున్నాం అని అన్నారు. పట్టణ అధ్యక్షులు మైలారపు రాంబాబు సంతోషిని దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి మరియు కార్యవర్గం సబ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



పట్టణానికి చెందిన శ్రీ వాసవి మాత చైతన్య నగర్ ఆర్యవైశ్య వాడకట్టు సంఘం ఆధ్వర్యంలో మండలంలోని మేడిపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి,శ్రీ రామసాహిత వెంకట సత్యనారాయణ దేవాలయంలో సోమవారం 25 జంటలతో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈసందర్భంగా కార్తీకమాస ఉసిరి చెట్టు కింద వనభోజనాలు ఘనంగా నిర్వహించి,వచ్చిన అతిధులను ఘనంగా సన్మానించారు.అనంతరం ఆర్యవైశ్య మహాసభ జగిత్యాల జిల్లా అధ్యక్షులు మైలారపు లింబాద్రి మాట్లాడుతూ..సామూహిక సత్య నారాయణ స్వామి వ్రతాలు చేయడం ఎంతో గొప్ప విషయమని, హిందూ సంస్కృతిని పెంపొందిస్తూ ముందు ముందు కూడా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడితే బాగుంటుందని అన్నారు. ఈకార్యక్రమంలో మెటుపల్లి ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు మైలారపు రాంబాబు,ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కోట సుమన్,సంఘం నాయకులు చాడ చందు,గంప శ్రీనివాస్,కటకం శంకర్, వెలుగందుల లక్ష్మి నర్సయ్య,ఎల్మి రవి,దొంతుల లక్ష్మీనారాయణ, పడిగేల శివ,చాడ సురేష్,కోట కిరణ్,పడిగేల శ్రీను,బండారి శివ,దొంతుల సంతోష్,పుల్లూరి మధుమిత, పుల్లూరి నవీన్,చిలమంతుల శివ, లక్ష్మీపతి,చిట్టిమిల్లి శ్రీనివాస్, బండారి ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శులు, లబ్ధిదారులకు... హౌసింగ్ అధికారుల సూచనలు

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని పలు గ్రామాల్లో ఇందిరమ్మ గృహాల



నిర్మించుకునే లబ్ధిదారులకు, పంచాయితీ కార్యదర్శులు ప్రభుత్వం సూచించిన నిబంధనలు తెలపాలని సోమవారం హౌసింగ్ డిఈ లు వెంకట రమణ, ప్రవీణ్ కుమార్ లు ఆదేశించారు. ఈ సందర్భంగా వీణవంక మండలం కేంద్రంలోని పలు ఇందిరమ్మ లబ్ధిదారులతో కలిసి మండల కేంద్రంలో నిర్మించిన నమూన గృహాముపై అవగాహన కల్పించారు. అంతేగాకుండా స్లాబ్ ఏరియాను పెంచుకొనే లబ్ధిదారులకు అదనపు ఛార్జీలు, ఖర్చు పెరగడం వలన స్లాబ్ ఏరియాను తగ్గించుకోవాలని, ఏరియాను 800 నుండి 900 అడుగుల వరకు పరిమితం చేయాలని పంచాయితీ కార్యదర్శులు ప్రతి లబ్ధిదారునికి అవగాహన కల్పించాలన్నారు. మెట్ల వైపు 5 నుండి 6 అడుగులు, ఇతర వైపులు 1 నుండి 2 అడుగులు గరిష్టంగా ఉండే విధంగా చూడాలని, వేయి చదరపు అడుగులు దాటితే స్లాబ్ బిల్లు చెల్లింపు ఉండదని, నేటి నుండి ఇందిరమ్మ యాప్ లో స్లాబ్ ఏరియాను నమోదు చేయడం జరుగుతుందని, ఈ నిబంధనలు పాటించని లబ్ధిదారులకు బిల్లు రావడం కష్టంగా ఉంటుందని, కార్యదర్శులు, లబ్ధిదారులు వివరించాలని హౌసింగ్ అధికారులు కోరారు.

# నేడు నర్సింహ స్వామి ఆలయంలో సుదర్శన నృసింహ మహాయాగం, కళ్యాణం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలంలోని కోర్కల్ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో మంగళవారం సుదర్శన నృసింహ మహాయాగం, కళ్యాణం అత్యంత వైభంగా నిర్వహించబడుతుందని ఆలయ కమిటీ చైర్మన్ కర్ర హరీన్ రెడ్డి, వైస్ చైర్మన్ సంగ సమ్మయ్య, కమిటీ సభ్యులు సోమవారం తెలిపారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు లక్ష్మి నరసింహ స్వామి ప్రీతి కోసం సుదర్శన నృసింహ స్వామి మహాయాగం, 12 నుండి 1.30 గంటల వరకు యాగములో పాల్గొన్న భక్తులకు కోసం మహా అన్నదానము ఏర్పాటు చేయనుందని తెలిపారు. మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 6 గంటలకు కళ్యాణం వేద పండితులతో శాస్త్రోక్తంగా నిర్వహించబడుతుందని, సాయంత్రం 6 గంటల తర్వాత కార్తీక దీపోత్సవం, హోమం కార్యక్రమాలతో ఉత్సవం ముగుస్తుందని వారు వివరించారు. కాగా కళ్యాణోత్సవంలో పాల్గొనే భక్తుల జంట 1,116 రూపాయలు తప్పకుండా చెల్లించి, సంప్రదాయ దుస్తులతో హాజరు కావాలన్నారు. సుదర్శన, నృసింహ మహాయాగం లో భక్తులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని వారు కోరారు.

# కిషన్ రెడ్డి కుటుంబానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పరామర్శ

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:**

ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన హుజురాబాద్ మండలం పోతిరెడ్డిపేట గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు చొల్లేటి కిషన్ రెడ్డి కుటుంబాన్ని సోమవారం హుజురాబాద్ శాసన సభ్యులు పాడి కౌశిక్ రెడ్డి సందర్శించి పరామర్శించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మృతి పట్ల తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కిషన్ రెడ్డితో తనకున్న అనుబంధాన్ని వారి కుటుంబ సభ్యులతో కౌశిక్ రెడ్డి పంచుకున్నారు. కిషన్ రెడ్డి మృతి పార్టీకి తీరని లోటని, వ్యక్తిగతంగా తనకెంతో ఆయనతో అనుబంధం ఉందని వివరించారు. ఎమ్మెల్యే వెంట రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాధిక శ్రీనివాస్, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావులతో పాటు తదితరులు మృతుని కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు.




## మహిళలను వేదిస్తే చర్యలు తప్పవు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మహిళలు,యువతులు,విద్యార్థినిలను వేదిస్తే చట్ట రీత్యా చర్యలు తప్పవని షీ టీమ్ ప్రతినిధులు పేర్కొన్నారు.మండలంలోని రేపాక,సోమవారం పేట,వెంకట్రావు పల్లె,అనంతగిరి గ్రామాల పాఠశాలల్లో సోమవారం విద్యార్థులకు బృందం అవగాహన కల్పిం చారు.మ హిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వలన గానీ,మరే విధమైన వేధింపుల వలన గానీ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చని తెలిపారు.జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని,ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ



కార్యక్రమంలో షీ టీం సభ్యులు ఏఎస్ఐలు వీరయ్య,ప్రమీల, కానిస్టేబుల్ శ్రీనివాస్, ప్రియాంక వివిధ పాఠశాలల ప్రధాన పాల్గొన్నారు.

## అర్జీలు సకాలంలో పరిష్కరించాలిఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త

: ప్రజావాణికి వచ్చే అర్జీలు సకాలంలో పరిష్కరించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ప్రజల నుంచి ఇంచార్జి కలెక్టర్ సోమవారం 149 దరఖాస్తులు స్వీకరించారు. అన్ని దరఖాస్తులు ఆన్లైన్లో పూర్తిగా పరిష్క రించాలని పెండింగ్ పెట్టవద్దని ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు బాధ్యులు తప్పనిసరిగా ప్రజావాణికి హాజరుకావాలని స్పష్టం చేశారు. నూతన వైద్యశాలలు, అంగన్వాడిలు, పాఠశాలల భవనాలకు మిషన్ భగీరథ నీటి, విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలన్నారు . ఆధార్ కార్డ్ తీసుకునేందుకు ఇబ్బంది పడుతున్న విద్యాలయాల విద్యార్థులకు త్వరితగతిన బర్త్ సర్టిఫికెట్ జారీ



చేయాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల వేములవాడ ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, డీఆర్డీఓ శేషాద్రి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

## బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ మహేష్. బి.గితే తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 28 ఫిర్యాదులను జిల్లా ఎస్పీ స్వీకరించారు . ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్ కి



వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు . గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షి ంచుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

## రైతులను దోచుకుంటున్న నిర్వాహకులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతు లను నిలువునా ముంచ ుతున్నారని బీజేపీ మండల ఉపాధ్యక్షుడు గుంటి మహేష్ పేర్కొ న్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సంచికి 42 కిలోలు తూకం వేయ వాల్సి ఉండగా అదనంగా 500 గ్రాములు అదనంగా తూకం వేసి అందినకాడికి దోచుకుంటున్నారని తెలిపారు.కొన్ని గ్రామాల్లో ఏకంగా సంచికి 43 కిలోలు తూకం వేసిన అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు.అధికంగా తూకం వేయడం ఏమిటని ప్యాక్స్ నిర్వాహకులను నీలదీయగా,ఐకెపి సెంటర్ నిర్వాహకులు అలానే తూకం వేస్తున్నారని,మేము కూడా ఐకెపి వాళ్ళ మాదిరిగా తూకం వేయడం జరుగుతుందన్నారు.ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతులను నిలువునా ముంచుతున్నా అధికారులు నిద్రవస్థలో ఉన్నారని విమర్శించారు.ఇప్పటికైనా అన్ని సెంటర్ లల్లో ఒకే విధమైన తూకం వేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లేని పక్షములో బిజెపి తరపున ధర్నా చెప్పడతామని మహేష్ హెచ్చరించారు.

## ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బీమా పాలసీతో ఎంతో మేలు జరుగుతుంది

:నల్గొండ నార్త్ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోస్ట్సు సైది రెడ్డి

రామన్నపేట, నవంబర్ 17 ప్రభాతవార్త

ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ బీమా పాలసీలతో కుటుంబాలకు మేలు కలుగుతుందని నల్గొండ నార్త్ సబ్ ఇన్స్ పెక్టర్ ఆఫ్ పోస్ట్సు సైది రెడ్డి సూచించారు. మండలంలోని సిరిపురం గ్రామానికి చెందిన తుంగ గోవర్ధన్ ఇటివల ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆయన జీఏజీ పాలసీ తీసుకోవడంతో ఆయన కుటుంబసభ్యులకు రూ.15 లక్షల బీమాకు సంబంధించిన చెక్కును ఆయన భార్య తుంగ రాధకు సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 65 ఏండ్ల లోపు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పాలసీని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వెంకటేష్, మెయిల్ ఓవర్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్వయం పరిపాలన దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:




బాలల దినోత్సవం పురస్కరించుకొని గంభీరావుపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాం శాలలో స్వయం పరిపాలన దినోత్సవం సోమవారము ఘన ంగా జరిగింది. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భ ంగా విద్యార్థులు ఉపాధ్యాయులై విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం విద్యా బోధనలోని వారి అనుభవాలను కింది తరగతిలో విద్యార్థులతో పంచుకున్నారు. విద్యార్థుల ఒకరోజు బోధన తీరును తరగతుల వారిగా ప్రధానోపాధ్యాయులు పద్మాదేవి పర్యవేక్షి ంచారు.

## కారు ఢీకొని మహిళ మృతి

తంగళ్ళపల్లి ప్రభాతవార్త..

తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ఇందిరానగర్ కు చెందిన ముగ్దం బుచ్చవ్వ అనే మహిళను కారు ఢీ కొనగా రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.వివరాల్లోకి వెళితే బుచ్చవ్వ అనే మహిళ కూరగాయలు అమ్ముతూ జీవిస్తుంది.సోమవారం ఉదయం 4:30 గంటల సమయంలో సిరిసిల్లకు కూరగాయలు అమ్మడానికి వెళ్తుండగా తంగళ్ళపల్లి గ్రామంలోని కొండా లక్ష ్మణ్ బాపూజీ విగ్రహం వద్ద రోడ్డు పక్కన నిలబడి ఉండగా సిద్దిపేట నుండి సిరిసిల్ల వైపు వెళ్తున్న కార్ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందింది.కారు డ్రైవర్ మోమన్ కారు ను అతివేగంగా అజాగ్రత్తగా నడపడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది.మృతురాలు భర్త ముగ్ధం మల్లయ్య పోలీస్ స్టేషన్ కు వచ్చి



## దుబాయ్ లో వలస కూలికి కష్టాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



బతుకు దెరువు కోసం ఉన్న ఊరును కన్న వారిని వదిలి దుబాయ్ వెళితే విధి వక్రీకరించింది.దుబాయ్ వెళ్లి కనీసం పది రోజులు గడవకముందే కష్టాలు కన్నీటిని తెచ్చి పెట్టాయి. పేద వలస కూలి దాసరి పర్శరామును తిరిగి గ్రామానికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణను వాట్సాప్ సమాచారం ద్వారా వేడుకున్నాడు.వివరాల ప్రకారం మండలములోని సిరికొండ గ్రామానికి చెందిన దాసరి పర్శరాములు ఈ నెల13వ తేదీన దుబాయ్ వెళ్లినట్లు తెలిపారు.ఏజెంటును నమ్ముకొని దుబాయ్ వెళ్లిన ఆయనకు ఏజెంట్ చెప్పిన పని కాకుండా వేరే పని కల్పించడముతో ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు.ఇండియా కరెన్సీ రెండు లక్షల ఏజెంట్ కు చెల్లించి దుబాయ్ వెళ్లానని ఆవేదన వ్యక్తం చేశారు.ముగ్గురు ఆడపిల్లలు ఉన్న నాకు వారికి మంచి భవిష్యత్ కల్పించాలని దుబాయ్ రాగా విధి వక్రీకరించిందన్నారు.తిరిగి స్వగ్రామానికి రావడానికి కంపెనీ యజమాని 2లక్షలు చెల్లించి వెళ్ళమని డిమాండ్ చేస్తున్నారని,స్థోమత లేని నన్ను ఆదుకొని స్వగ్రామం చేరేలా చర్యలు చేపట్టాలని పర్శరాములు రోదిస్తూ ప్రభుత్వాన్ని కోరారు.

## 19 న జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలు ఈ నెల19వ తేదీన స్థానిక మినీ స్టేడియంలో నిర్వహించనున్నట్లు జిల్లా టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ మునిరుద్దీన్ తెలిపారు. ఈ పోటీలలో అండర్ 11,13,15,17,19 విభాగాలతో పాటు బాలురు,బాలికలు, వ ు ర ు ష ు ల ు , మ ు వి ా ళ ల ు పాల్గొనాలన్నారు.ఆసక్తి గల క్రీడాకారులు స్టడీ సర్టిఫికేట్,ఆధార్ కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఉదయం 9 గంటలకు రిపోర్ట్ చేయాలనిసూచించారు.ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28,29,30 తేదీలలోహైదరాబాదులోజరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు.

## ఉపాధి కల్పించాలని కళాకారుడి విన్నపం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ముస్కానిపేట గ్రామానికి చెందిన పేద కళాకారుడు తునికి తిరుపతి తనకు ఉద్యోగం కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుక ున్నాడు.ప్రైవేటు పాఠశాలలో చిన్న పాటి ఉద్యోగం చేస్తూ నా కళా రంగాన్ని ప్రదర్శిస్తున్న కానీ పేదరికం నన్ను వెంటాడుతుందని ఆవేదన చెందారు.స్వయంగా పాటలు,కవితలు రాసి,ఏకపాత్రాభి నయంతో పాటు కళా వేషాలు ప్రదర్శన చేస్తున్న నాకు ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో మంచి గుర్తింపు ఉన్న, మండలములో ఎవరు గుర్తించక పోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో అనేక అవార్డులు,ప్రశంస పత్రాలు పొంది పలువురి మనసులను చూరగొన్నట్లు తెలిపారు.నా కళను ఇంకా మెరుగు పరచుకోవడానికి ప్రభుత్వం సహకరించాలని, ఆర్థికంగా నిరుపేదనైనా నాకు ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణను తిరుపతి వేడుకున్నారు.

## విద్యార్థులు సేవాభావం కలిగివుండాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

విద్యార్థులు చదువుతో పాటు సేవాభావం కలిగి ఉండాలని ఎంపిడివో శశికళ సూచించారు. మండలములోని వెల్జి పూర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సోమవారం క్రీడా దుస్తుల పంపిణి కార్యక్రమంలో పాల్గొన్నారు.స్థానిక ఉపాధ్యాయుడు హరి కృష్ణారెడ్డి స్వంత ఖర్చులతో విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ పద్మ,ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ ులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# ప్రజావాణి అర్జీలకు సత్వర పరిష్కార మార్గం చూపాలి

### వినతులు స్వీకరించి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త :

ప్రజావాణి అర్జీల పై సమగ్ర విచారణ జరిపి సమస్యలను పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులను అదనపు కలెక్టర్ లు మరియు ఆర్డీఓల తో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పలు సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాలనుండి ప్రజలు సమస్యలు విన్నవించుకోడానికి ప్రజావాణికి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పై సమగ్ర విచారణ చేపట్టి త్వరగా పరిష్కారానికి చొరవ చూపాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన




ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, బి.రాజగౌడ్, జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల ఆర్డీఓలు మధు సూదన్, శ్రీనివాస్, జీవాకర్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త

జగిత్యాల అర్బన్ పీఎంశ్రీ ధరూర్ క్యాంప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం సోమవరన్ నిర్వహించారు. జగిత్యాల నుండి జిల్లా బాలల పరి రక్షణ విభాగన్ నుండి చైల్డ్ లైన్ 1098 అధికారి కేసు వర్కర్ రజిత స్కూల్ లోని పిల్లలకు బాల్య వివాహంపై అవగాహన కల్పించడం జరిగింది. స్కూల్లో పిల్లలకి బాల్య వివాహ చట్టం 2006, పోక్సో చట్టం 2012, మత్తు పదార్థాలు మాదకద్రవ్యాలు పై అవగాహన కల్పించడం జరిగింది. బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు అమ్మాయికి 21 సంవత్సరంలోపు అబ్బాయికి వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అందుకు రెండు సంవత్సరాల జైలు శిక్ష మరియు లక్ష రూపాయల వరకు జరిమానా విధించబడునని అదేవిధంగా బాల్యవివాహాల వల్ల పిల్లలకు భవిష్యత్తులో మానసిక శారీరక ఎదుగుదల ఆగిపోతుందని అలాగే ప్రభుత్వం నుంచి ఇచ్చే ప్రోత్సాహాలు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి పథకాలు వర్తించవని, గ్రామపంచాయతీ పరిధిలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు చేసి పిల్లల సమస్యలను గురించి చర్చించి పిల్లలకు సమస్య ఉంటే ఈ కమిటీ దృష్టికి తీసుకురావాలని కోరారు. మరియు బాలబాలికలు మత్తు కి బానిస అవ్వడం మరియు మొబైల్ ఫోన్స్




కి దూరంగా ఉండాలని అలాగే 18 సంవత్సరాల లోపు బాలబాలికలకి రక్షణ మరియు సంరక్షణ అవసరమైన పిల్లల కొరకు 24 గంటలు పనిచేసే ఉచిత అత్యవసర ఫోన్ సేవా సౌకర్యం చైల్డ్ హెల్ప్ లైన్1098 పోలీస్ 100, సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బాల్య వివాహాలు లేని భారతదేశ కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ధరూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర్ నాథ్ రెడ్డి, ఐసీడీస్ సూపర్వైజర్ స్వరూప రాణి, లహరి, అంగన్వాడి టీచర్ శ్యామల, ఆశా వర్కర్ అంజలి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, పవన్, షకీల్, ప్రభాకర్, కిరణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఆల్ ఫోర్స్ కళాశాల మీద కమిటీ వేసి విచారణ చేయాలి

### కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ కన్నా

జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:



ఆల్ ఫోర్స్ కళాశాల మీద కమిటీ వేసి విచారణ చేయాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముఖేష్ కన్నా జగిత్యాల జిల్లా కలెక్టర్ కు సోమవారం ఫిర్యాదు . ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ఆల్ ఫోర్స్ కళాశాల యాజమాన్యం వారు అకాడమిక్ ఫీజు చెల్లించనిదే ఎగ్జామ్ ఫీజు ఎట్టి పరిస్థితుల్లో తీసుకోపోమని విద్యార్థులను బెదిరిస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తూ ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న ఆల్ ఫోర్స్ కళాశాల యాజమాన్యం మీద ఒక కమిటీ వేసి ఆల్ ఫోర్స్ కళాశాల మీద పూర్తి విచారణ చేపట్టాలని లేని పక్షంలో సిబిసిఐడి విచారణకు ప్రభుత్వానికి తెలపాలని పేద మధ్య తరగతి విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న ఆల్ ఫోర్స్ కళాశాల యాజమాన్యం మీద చర్య తీసుకోవాలని వారి ఆస్తులను ప్రభుత్వం జప్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సేవాదళ్ కార్యదర్శి ముకేష్ కన్నా, రమణ, కిషోర్, పార్థు, రాహుల్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంల గోదాము తనిఖీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్‌లో గల ఈవీఎం లను భద్రపరిచిన గోదామును సోమవారం తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బి. సత్యప్రసాద్. ప్రతినెల ఈవీఎంల తనిఖీ లో భాగంగా గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతో పర్యవేక్షించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి.ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కలెక్టరేట్ ఏవో హకీమ్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ పాల్గొన్నారు.

### నీటి సరఫరా చేయాలని కమిషనర్ కు లేఖ రాసిన మాజీ మంత్రి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా కేంద్రంలోని 30 వ వార్డులోగత వారం రోజులుగా షెడ్యూల్డ్ కుల ,మైనారిటీ ప్రాంతంలోని ఖిలగడ్డ ప్రాంతంలో డిస్ట్రిబ్యూటరీ పైప్ లైన్లు పగిలిపోవడం వల్ల తాగునీరు అందక ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే నీటి సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్ కు మాజీ మంత్రి జీవన్ రెడ్డి సోమవారం లేఖ రాశారు. ముఖ్యంగా ఇది కార్తీక మాసం కావడంతో హిందూ కుటుంబాలు తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్నాయి మాజీమంత్రి జీవన్ రెడ్డి దృష్టికి రావడంతో నీటి సరఫరా వ్యవస్థను పునరుద్ధరించడానికి, కనీసం ట్యాంకర్లతో సరఫరా అందించే వరకు, వెంటనే అవసరమైన చర్యలు తీసుకోవాలని మాజీమంత్రి తాడిపర్తి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## స్పెషల్ కాంపెయిన్ 5.0లో భాగంగా తెలంగాణ మోడల్ స్కూల్‌ను పరిశీలించిన రాష్ట్ర పరిశీలకులు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి పి ఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్ ను సోమవారం రోజున అసిస్టెంట్ డైరెక్టర్ మోడల్ స్కూల్స్ కే.సులోచన పరిశీలించారు. పాఠశాల పరిసరాలను, లైబ్రరీ, సైన్స్ ల్యాబ్ లు, కిచెన్ గార్డెన్ పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి విద్య బోధన తీరుని తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సులోచన తో పాటు, సెక్టోరియల్ ఆఫీసర్ మహేష్ పాల్గొన్నారు అనంతరంపాఠశాల ప్రిన్సిపల్ సరిత దేవి, వైస్ ప్రిన్సిపాల్ నాగేష్ ఉపాధ్యాయ బృందం తో మాట్లాడిన రాష్ట్ర పరిశీలకులు రానున్న పదవ తరగతి ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలలో మంచి ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలని తెలిపారు.

## దుబ్బ రాజన్న ను దర్శించుకున్న డీఎస్పీ రఘు చందర్

**సారంగాపూర్ ప్రభాత వార్త** :మండలం లో ని పెంబట్ల కోనాపూర్ గ్రామ దుబ్బరాజేశ్వరస్వామి ని జగిత్యాల డీఎస్పీ రఘు చందర్ దంపతులు సోమవారం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం చేశారు. దేవాలయములో డీఎస్పీ రఘు చందర్ ఆలయ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారులు, అర్చకులు అనంతరం వేదఆశీర్వాదము, స్వామివారి శేష వస్త్రము, చిత్రపటం, ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమం ఎన్నె గీత, నాయకులు ఆలయ అధికారులు, అర్చకులు, తదితరులు పాల్గొన్నారు



# అల్ఫోర్స్ లో ఘనంగా ఓరిసన్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే వివిధ అంశాల పట్ల సమగ్ర అవగాహన కల్పించాలని,వాటిలో నైపుణ్యం పొందే విధంగా చేయూతనివ్వాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి తెలిపారు.సోమవారం భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో సృజనాత్మకంగా నిర్వహించినటువంటి "ఒరిస్సన్" కార్యక్రమం ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని,అంశాలలో పట్టు సాధించే విధంగా సమగ్ర సమాచారం ఇవ్వాలన్నారు. విద్యార్థుల్లో దాగిన ప్రతిభను వెలికి తీయడానికి వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అనేక రకమైన కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు.వాటిలో పాల్గొనేందుకు ప్రోత్సాహంతో పాటు ప్రశంస పత్రాలను అందిస్తున్నామని చెప్పారు. విద్యార్థులకు తరగతి గదిలోని విషయాలను చాలా చక్కగా వర్ణించాలని, పట్టు సాధింపచేయాలని సూచించారు. ప్రధానంగా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఇష్టమైన రంగాలలో శిక్షణ ఇప్పించాలని, వనరులను కల్పించి ఎప్పటికప్పుడు పరిశీలించి సమన్వయంతో వారి పిల్లలని ఉత్తమంగా తీర్చిదిద్దాలని సూచించారు.కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో చాలా చక్కగా ఆలయాల ప్రాముఖ్యత, న్యూట్రిషన్ విశిష్టత,సాంస్కృతిక వైభవం, ఆరోగ్యకరమైన అనారోగ్యమైన ఆహారం, మొబైల్ అవేర్నెస్, అల్ఫోర్స్ కైండ్నెస్ వాల్ అల్ఫోర్స్ ట్రైన్, జంక్ ఫుడ్ నష్టాలు, హెల్తీ ఫుడ్ ప్రభావాలు తదితర అంశాల పట్ల చాలా చక్కటి అవగాహన కల్పించామని చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఉక్కు మనిషికి ఘన నివాళి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ కు చెందిన మై భారత్ కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ అండ్ పీజీ కాలేజ్, కరీంనగర్ లో యూనిటీ మార్చ్ కార్యక్రమం ఘనంగా సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరై మాట్లాడారు.. సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు అఖండ భారతదేశం ఐకమత్యంగా ఉందన్నారు. మహనీయుల జీవిత చరిత్ర ప్రతి ఒక్కరూ తెలుసుకొని స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. సర్దార్ పటేల్ ఆయన స్ఫూర్తితోనే కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు భారతదేశాన్నీ ఐక్యం చేసిందని తెలిపారు, ప్రధానమంత్రి మోడీ పిలుపుమేరకు ప్రతి జిల్లాలోని పాదయాత్రలు చేపడుతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన అతిథులు, విద్యార్థులు ఐక్యత ప్రతిజ్ఞ చేశారు.కార్యక్రమంలో భాగంగా బండి సంజయ్ ఎస్ ఆర్ ఆర్ కళాశాల ప్రాంగణం నుండి పాదయాత్రను ప్రారంభించారు. ఈ పాదయాత్ర ఒగ్గుడోలు కళాకారులతో కోర్టు చౌరస్తా నుండి, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, టవర్ సర్కిల్, కలెక్టర్ క్యాంప్ ఆఫీస్, బస్టాండ్ మీదుగా కళాభారతి వరకు సాగింది. ఈ కార్యక్రమంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ చిన్నమైల్ అంజి రెడ్డి,టీచర్స్ ఎమ్మెల్సీ మాల్క కొమురయ్య,కలెక్టర్ పమేలా సత్పతి,సిపి గౌస్ ఆలం,భారత్ స్కౌట్ సైడ్ గైడ్స్ విద్యార్థులు దాదాపు 800 మంది,తదితరులు పాదయాత్రలో పాల్గొన్నారు.



## కెప్టెన్ లక్ష్మి కాంతారావ్ జన్మదిన వేడుకలు

**చిగురుమామిడి, ప్రభాత వార్త:**

చిగురుమామిడి మండల కేంద్రంలో కెప్టెన్ లక్ష్మీ ¤కాంత రావు జన్మదిన వేడుకలు బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కెప్టెన్ లక్ష్మీ ¤కాంతరావు నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజాక్షేత్రంలో ప్రజల సేవ చేయాలని, తెలంగాణ సాధన పోరాటం లో వారు అందించిన సేవలను కొనయాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, మండల అధ్యక్షులు మామిడి అంజయ్య, మాజీ రైతుబంధు సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, మాజీ మండల అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, మండల నాయకులు ముక్కెర సదానందం, బెజ్జంకి రాంబాబు, నాగేల్లి రాజిరెడ్డి, గీట్ల తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు



## కన్నతండ్రి కాల యముడు

### కూతురి హత్య
### కొడుకుపై హత్యాయత్నం
### అరెస్టు చేసిన పోలీసులు

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కన్న తండ్రి కాలయముడయ్యాడు. వైకల్యం కలిగిన పిల్లల్ని భారం అనుకొని అంతం అందించేందుకు సిద్ధమయ్యాడు. అనుకున్నది తడువుగా ఆచరణలో పెట్టి పిల్లలిద్దరిని హత్య చేసేందుకు ప్రయత్నించాడు. ఈ ఘటనలో కూతురు ప్రాణం కోల్పోవు కొడుకు ప్రాణాపాయస్థితి నుండి తప్పించుకోగలిగాడు. చేసిన తప్పు నుండి తప్పించుకునేందుకు పరారైన నిందితుడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకున్న ఈ ఘటన వివరాలు ఇలా ఉన్నాయి.కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన హత్యాయత్నం, హత్య కేసులో ప్రధాన నిందితుడిని సోమవారం ఉదయం పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడు అనవేణి మల్లేష్ (38) వాసవినగర్, వావిలాలపల్లి, కరీంనగర్‌లో నివాసముంటున్నాడు.నిందితుడు అనవేణి మల్లేష్, తన భార్య పోశవ్వ ను 2009లో వివాహం చేసుకున్నాడు. వీరికి హర్షిత్ (కొడుకు), హర్షిత (కూతురు) అనే ఇద్దరు పిల్లలు జన్మించారు. దురదృష్టవశాత్తు, ఆ ఇద్దరు పిల్లలు చిన్న వయస్సులోనే మానసిక, శారీరక అంగవైకల్యంతో బాధపడుతున్నారు.వైద్య చికిత్స కోసం నిలోఫర్, ఉస్మానియా, నిమ్స్, నేషనల్ హ్యాండీక్యాప్డ్ హాస్పిటల్ (బోయినపల్లి), కరీంనగర్ ప్రైవేట్ ఆసుపత్రులు, తిరుపతి బర్డ్స్ మరియు స్విమ్స్ వంటి అనేక ఆసుపత్రులలో పరీక్షలు చేయించినా, పిల్లల పరిస్థితిలో ఎటువంటి మార్పు రాలేదు. స్విమ్స్ వైద్యులు పిల్లల పరిస్థితి జీవితాంతం మారదని స్పష్టం చేయడంతో నిందితుడు తీవ్ర మానసిక ఆందోళనకు గురై అడ్డు తొలగించుకోవాలని భావించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఈ నెల 15 న మధ్యాహ్నం నిందితుడి భార్య శనివారం మార్కెట్‌కు వెళ్లిన సమయంలో, మొదట కూల్‌డ్రింక్‌లో పురుగుల మందు కలిపి పిల్లలకు ఇవ్వడానికి ప్రయత్నించగా, వారు నిరాకరించడంతో ఆ ప్రయత్నం విఫలమైంది.అనంతరం, నిందితుడు ఒక కాటన్ టవల్‌ను రెండు ముక్కలుగా చేసి, వాటిని ఉపయోగించి కూతురు (హర్షిత) , కొడుకు (హర్షిత్) మెడకు ఉరి వేసినట్లు విచారణలో అంగీకరించాడు.ఈ ఘటనలో కూతురు మరణించగా, కొడుకుపై హత్యాయత్నం జరిగింది. హత్య అనంతరం, నిందితుడు టవల్ ముక్కలను బయట పారవేసి ఇంటినుంచి పారిపోయాడు. మూడు రోజులపాటు తప్పించుకు తిరిగిన నిందితుడు మంచిర్యాల వెళ్లే గ్రామంలో కరీంనగర్ బస్టాండ్ లో పట్టుపడ్డాడు.నిందితుడిని చట్టపరమైన చర్యల నిమిత్తం రిమాండ్‌కు తరలించనున్నట్లు ఇన్స్పెక్టర్ జాన్ రెడ్డి తెలిపారు.

# కరీంనగర్ వార్త

## ఆగన్న ఆకస్మిక మృతి పట్ల కవ్వంపల్లి సంతాపం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

ఎన్టీఆర్ వీరాభిమాని, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు కళ్యాడపు ఆగయ్య మరణంపై కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విచారం వ్యక్తం చేశారు. రాజకీయాల్లో నైతిక విలువలు పాటించే నాయకులు అరుదని, అందులో కళ్యాణపు ఆగయ్య ఒకరని ఆయన పేర్కొన్నారు.కళ్యాడపు ఆగయ్య మృతితో ఆ పార్టీ ఒక మంచి నాయకుడిని కోల్పోయిందని ఆయన పేర్కొన్నారు. ఆగయ్యతో తనకు మంచి అనుబంధం ఉందని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గుర్తు చేశారు.ఎన్టీఆర్ వీరాభిమాని అయిన కళ్యాడ పు ఆగయ్య ఎన్టీఆర్ అభిమాన సంఘం జిల్లా అధ్యక్షులుగా. టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శిగా, కరీంనగర్ పట్టణ అధ్యక్షునిగా, నగర అధ్యక్షునిగా, నియోజకవర్గ ఇన్చార్జిగా అనేక సేవలందించారని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.

## ప్రజావాణికి 288 దరఖాస్తులు

**కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:**

ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ ఆడిటోరియంలో కలెక్టర్ పమేలా సత్పతి ప్రజల నుండి దరఖాస్తులు సోమవారం స్వీకరించారు. 288 అర్జీలు రాగా సత్వర పరిష్కారం కోసం వాటిని వివిధ శాఖల అధికారులకు బదిలీ చేశారు. పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, లక్ష్మి ¤ కిరణ్,మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా రెవెన్యూ అధికారి వెంకటేశ్వర్లు, ఆర్డీవోలు మహేశ్వర్, రమేష్ బాబు పాల్గొన్నారు.

## ప్రత్యేక లోక్ అదాలత్ ద్వారా 1280 కేసులు పరిష్కారం: కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం వెల్లడి..

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక లోక్ అదాలత్ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని, ఈ అదాలత్ ద్వారా మొత్తం 1280 కేసులను సామరస్యంగా పరిష్కరించడం జరిగిందని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా ఎఫ్ఐఆర్ కేసులు 257,ఈపెట్టి కేసులు 23,డ్రంకెన్ అండ్ డ్రైవ్ !! మోటార్ వెహికల్ చట్టం కేసులు 1008,సైబర్ కేసులు 57 పరిష్కరించబడినట్లు తెలిపారు.పరిష్కరించబడిన 57 సైబర్ క్రైమ్ కేసుల ద్వారా బాధితులకు సంబంధించిన వివిధ బ్యాంక్ ఖాతాలలో నిలుపుదల చేసిన మొత్తం ..51,39,568 డబ్బును మొత్తాన్ని తిరిగి బాధితులకు అందజేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, కోర్టు డ్యూటీ అధికారులను ఈ సందర్భంగా సిపి అభినందించారు.

## ఘనంగా మాజీ ఎంపి కెప్టెన్ జన్మదిన వేడుకలు

**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:**

మాజీ రాజ్యసభ సభ్యులు, మాజీ మంత్రి కెప్టెన్ వి. లక్ష్మి కాంతారావు జన్మదిన వేడుకలు సోమవారం హుజురాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించారు. ఆయన మరిన్ని జన్మదినాలు జరుపుకొని ప్రజాసేవలో పాల్గొనాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, కల్లేపల్లి రమాదేవి, ముక్క రమేశ్, పాల కిషన్, కల్లేపల్లి రోశేందర్, సోషల్ మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణమూర్తి, దిల్ శ్రీనివాస్, వేల్పుల రత్నం, పాస్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 19న నిర్వహించే బిసి సదస్సును రాజకీయ పార్టీలకు అతీతంగా తరలివచ్చి విజయవంతం చేయండి..

## మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.. ఎస్ తిరుపతయ్య

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

బిసి రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అని నినాదంతో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే బిసి సదస్సును హుజురాబాద్ నియోజకవర్గంలోని రాజకీయ పార్టీలకు అతీతంగా, అన్ని వర్గాల బిసిలందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రదాన కార్యదర్శి డాక్టర్ శనిగరపు తిరుపతయ్య అన్నారు. సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెడిసిసి జిల్లా వైస్ చైర్మన్ పింగిలి రమేష్, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్, మాజీ సర్పంచులు పొనగంటి మల్లయ్య, ఎర్రం రాజు సురేందర్ రాజు, కార్మిక సంఘం నాయకులు గుంటి సామ్రాజ్యం, బిసి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు యేబూషి శ్రీనివాస్, బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజులు మాట్లాడుతూ బిసి రిజర్వేషన్ల సాధనకై నిర్వహించతలపెట్టిన భారీ సదస్సును మహిళలు, యువత, విద్యార్థులు, బిసి నాయకులు, కార్యకర్తలు, మేదావులు, బిసి రిజర్వేషన్ కోరుకునే వారందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. ఈ సదస్సు వక్తలుగా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బిసి రిజర్వేషన్ సాధన సమితి నాయకులు టి చిరంజీవులు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ మురళి మనోహర్, మానవ హక్కుల వేదిక నాయకులు ఎస్ జీవన్ కుమార్, సామాజిక న్యాయ వేదిక నాయకులు రంగు రాజేషంలు హాజరవుతున్నట్లు వారు తెలిపారు. బిసి వర్గాలకు చెందిన అన్ని కులల్లోని విద్యార్థులు నిరుద్యోగులు, మహిళలు, యువకులు వివిధ రాజకీయ పార్టీలో ఉన్న బిసి నాయకులు కలిసి తమ న్యాయమైన హక్కుల గురించి అధికారంలో ఉన్న ఎప్పటికైన అధికారంలోకి వచ్చే అన్ని పార్టీలను 42శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని వారు డిమాండ్ చేసారు. బిసిలకు విద్యా, ఉద్యోగ, ఉపాధి స్థానిక సంస్థల చట్టసభల్లో తమ జనాభా దోమాషాలో రిజర్వేషన్లకు, కోఱ్టలు అడ్డురాని విధంగా, రాజకీయ సమ్మతంగా చట్టం చేయాలని వారు డిమాండ్ చేసారు. రాష్ట్రం, కేంద్ర ప్రభుత్వంలోను ఈ మేరకు రిజర్వేషన్లు పెంచాలన్నారు. ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. బిసిలలో ఎ, బి, సి, డి వర్గీకరణ విద్యా, ఉద్యోగ రంగాల్లోనే కాదు.. రాజకీయ రంగంలో కూడా ఉండాలన్నారు. అన్ని స్థానాలలో అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యం ఉండాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వాహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్దత కల్పించాలని వారు డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో తాజా మాజీ కౌన్సిలర్ పొనగంటి రాము, ప్రైవేట్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మహ్మద్ రహమాన్, బిజెపి నాయకులు ప్రవీణ్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ.. బిసి రిజర్వేషన్ల కోసం ఈ నెల 19న మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో నిర్వహించనున్న బిసి రిజర్వేషన్ సదస్సు పోస్టర్‌ను కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో మానవ హక్కుల వేదిక, రాజకీయ పార్టీలు, దళిత ప్రజా సంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తరతరాలుగా విద్య, గౌరవం, సంపద అధికారల్లో బాగస్వామ్యం లేకుండా బిసి కూలాలు అణిచివేయబడ్డాయని, వ్యవస్థీకృత పీడనను ఇప్పటికి అనుభవిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేసారు. జమ్మికుంటలో నిర్వహించే సదస్సుకు రాజకీయ పార్టీలలోని బిసీ నాయకులు, దళిత ప్రజాసంఘాల ప్రతినిధులు, ఉద్యమకారులు, ప్రజాతంత్ర మేదావులు, బుద్ధిజీవులు విస్తృతంగా హాజరుకావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ తిరుపతయ్య, తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు, నాయకులు గుంటి సామ్రాజ్యం,



బండి రమేష్, కొలిపాక సారయ్య, మార్త రవీందర్, పులి జగన్నాథం, వేల్పుల ప్రభాకర్, సాదుల వెంకన్న, సదన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ బోర్డు స్కీంలను ప్రైవేట్ ఏజెన్సీలకు ఇస్తుంది.. వాటి అనుమతులను రద్దు చేయాలి..

## సిఐటియు జిల్లా సహాయకార్యదర్శి శంకర్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం సిఎస్సి హెల్త్ చెకప్‌ల పేరిట లక్షలాది సంక్షేమ బోర్డు నిదులను ప్రైవేట్ ఏజన్సీలకు ఇస్తుందని దీనిని వెంటనే ఆవి వేయాలని నిరసిస్తూ సోమవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట గాంధీచౌక్‌లో సిఐటియు నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ మాట్లాడుతూ తెలంగాణ బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో వందలాది మంది కార్మికులు జమ్మికుంట మండల కేంద్రంకు చుట్టు పక్కన మండలాల నుండి కూలీ పని నిమిత్తం అడ్డామీదికి వచ్చి జమ్మికుంట-వీణవంక ప్రదాన రోడ్డుపై పనుల కోసం ఎదురు చూస్తుంటారని ఇప్పటికే గతంలో అనేక ప్రమాదాలు జరిగాయని, చుట్టు పక్కల ఉన్న షాపు యజమానులు ఇబ్బదులు ఎదుర్కొంటున్నారని భవన నిర్మాణ కార్మికులకు జమ్మికుంట పట్టణ కేంద్రంలో ప్రత్యేక అడ్డా స్థలం కేటాయించి, అడ్డపై కనీస సౌకర్యాలు మంచినీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేసారు. లేబర్ కార్డు రెన్యూవల్ తదితర క్లైమ్‌ల కోసం వెల్లిన సందర్భంలో ఆన్‌లైన్ చేసే వారు అధిక మొత్తంలో డబ్బులు దండుకుంటున్నారని అటువంటి షాపులను సీజ్ చేయాలని, నిబంధలకు విరుద్ధంగా సర్వీస్ చార్జీలు వసూలు చేస్తున్నారన్నారు. కార్మిక శాఖలో మాములు తీసుకుంటున్న అదికారులపై చర్యలు తీసుకోవాలని, హుజురాబాద్ కార్మిక శాఖ కార్యాలయంలో కార్మికులు వెళ్తే పనులు కావడం లేదని, బ్రోకర్లు వెళ్తే పనులు అవుతున్నాయని, కార్డులు, క్లైమ్‌లు బ్రోకర్లు, ఎజెంట్ల ద్వారానే పనులు తొందరగా అవుతున్నాయని వీటన్నింటి సమస్యల పరిష్కారం కోసం దశలవారిగా సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిల్డింగ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గెరా రాజకుమారి, యూనియన్ నాయకులు పూదరి స్వామి, నరాల స్వరూప, స్టీఫెన్ రాజు, భాగ్యలక్ష్మి, సురేఖ, తిరుపతి, సంపత్, రత్నాకర్, రాజన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ యువ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం పోతిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ యువ నేత రాపర్తి అఖిల్ తండ్రి పోతిరెడ్డి పల్లి గ్రామ పంచాయతీ కారోబార్ రాపర్తి శ్రీనివాస్ గత 15 రోజుల క్రితం గుండె పోటుతో మృతి చెందాడు. తమ నాయకుల ద్వారా సమాచారం అందుకొన్న స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, రాష్ట్ర మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్, డిసిసి బ్యాంక్ ఉపాధ్యక్షుడు పింగళి రమేష్, హుజురాబాద్ మాజీ మున్సిపల్ చైర్మన్ రాధిక శ్రీనివాస్, మాజీ ఎంపిపి లు రేణుక తిరుపతి రెడ్డి, రాణి సురేందర్ రెడ్డిలతో పాటు తదితరులు మృతుని కుటుంబ సభ్యులను మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట బిఆర్ఎస్ నేతలు తాళ్ళపల్లి శ్రీనివాస్, తిప్పని ప్రశాంత్, గజ్జెల శ్రీకాంత్, ఒల్లాల శ్రీకాంత్ తో పాటు తదితరులు ఉన్నారు.



హుజూరాబాద్ వార్త



# బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలి

### -- మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య

వీణవంక, ప్రభాత వార్త:

బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కు చట్టబద్ధత కల్పించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతయ్య పేర్కొన్నారు. వీణవంక మండల కేంద్రంలో మానవ హక్కుల వేదిక ఆధ్వర్యంలో బిసిల హక్కులు బిసిలకు దక్కాలి, బిసి రిజర్వేషన్లు ప్రజాస్వామిక హక్కే అనే



నినాదాలతో బిసి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వాల్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బిసి లకు విద్యా, ఉద్యోగ, ఉపాధి, స్థానిక సంస్థల చట్టసభల్లో తమ జనాభా దామాషాలో రిజర్వేషన్లు కోర్టులు అడ్డురానీ విధంగా రాజ్యాంగ సమ్మతంగా చట్టం చేయాలని, రాష్ట్రంలోనే కాకుండా కేంద్ర సంస్థల్లోనూ ఆ మేరకు రిజర్వేషన్లు పెరగాలి, ప్రైవేట్ రంగంలో కూడా రిజర్వేషన్లు అమలు కావాలి, బిసిలలో ఏబిసిడిఈ వర్గీకరణ, విద్య, ఉద్యోగ రంగాల్లోనే కాదు రాజకీయ రంగాల్లో కూడా ఉండాలని, అన్ని స్థానాల్లో అన్ని వర్గాల మహిళలకు వారి దామాషా ప్రకారం ప్రాతినిధ్యం ఉండాలని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నాటికి అన్ని పార్టీలు కలిసి పెంచిన రిజర్వేషన్లకు చట్టబద్ధత సాధించాలని అన్నారు. ఈ డిమాండ్లతో 19 వ తారీకు బుధవారం జమ్మికుంట లోని దినేష్ కన్వెన్షన్ హాల్ లో ప్రత్యేకమైన సదస్సు నిర్వహిస్తున్నారని, దానిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుంటి సామ్రాజ్యం, గెల్లు కొమురయ్య, భానుచందర్, గెల్లు మల్లయ్య, హరీష్ వర్మ, మహేందర్ కుమార్, రాజయ్య, ఐలయ్య, ముజ్జు, కిరణ్, నరేష్, రాధాకృష్ణ, రాయమల్లు, మొండయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 19 న హుజురాబాద్ లో బూత్ సమ్మేళనం

వీణవంక, ప్రభాత వార్త:

ఈనెల 19 న హుజురాబాద్ లో జరిగే బిజెపి బూత్ సమ్మేళనం విజయవంతం చేయాలని బిజెపి మండల ఇంచార్జి జిల్లా ప్రధాన కార్యదర్శి చెన్నమాథవుని నరసింహా రాజు పిలుపు నిచ్చారు. సోమవారం వీణవంక మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షుడు బత్తిని నరేష్ అధ్యక్షతన బిజెపి ముఖ్య నేతల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన నరసింహా రాజు మాట్లాడుతూ బూత్ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాజరవుతున్నందున, దీనికి మండలములోని బిజెపి నేతలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశములో రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు రాజు, మాజీ అధ్యక్షుడు ఆదిరెడ్డి, నేతలు అమృత ప్రభాకర్, అప్పని కొమురయ్య, ఉడుత కుమార్, గొడుగు వినోద్, దాసారపు అశోక్, తిరుపతి రెడ్డి, దామోదర్, శ్రీనివాస్, కుమార స్వామి తో పాటు పాల్గొన్నారు.



# ఎక్కడి గొంగలి అక్కడే అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వ తీరు

గొర్రెల కాపరులకు ఇచ్చిన మాటను నెరవేర్చని ప్రభుత్వం

యూనిట్ ధరను రూ.2.5లక్షలకు పెంచాలి

విద్యుదాఘాతంతో మరణిస్తే రూ.25లక్షలు ఇవ్వాలి

గొర్రెకాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్

పెద్దపల్లి కలెక్టరేట్ ముందు ధర్నా



పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం యాదవులకు అనేక హామీలు ఇచ్చిందని, కానీ రెండేళ్ళు గడుస్తున్నా ఎక్కడి గొంగలి అక్కడే అన్న చందంగా ప్రభుత్వ తీరు ఉందని గొర్రెకాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ విమర్శించారు. గొర్రెకాపరుల సమస్యలు పరిష్కారించాలి, విద్యుత్‌శాఖ నిరక్ష్యాన్లికి నిరసనగా సోమవారం పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద గొర్రెకాపరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. సంఘం జిల్లా అధ్యక్షులు సలేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన చేపట్టిన ఈ ధర్నాలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, గొర్రెల స్కీం యూనిట్ ధరను రూ.2లక్షల 50వేల పెంచుతామని ఇచ్చిన మాటను నెరవేర్చలేదని ఆరోపించారు. విద్యుత్‌శాఖ నిరక్ష ్యంతో గొర్రెలు, గొర్రెకాపరులు ప్రాణాలు కోల్పోతున్నారని, విద్యుత్‌ఘాతంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నా అరకొరగా పరిహారం అందిస్తూ చేతులు దులుపుకుంటున్నారని విద్యుత్‌శాఖపై ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యుత్ ప్రమాదాల్లో గొర్రెలకాపరి చనిపోతే అందించే పరిహారం రూ.5లక్షల నుంచి రూ.25లక్షలకు పెంచాలని, అలాగే ప్రమాదంలో చనిపోయిన గొర్రెకు రూ.20వేలు, పొట్టేలుకు రూ.30వేల పరిహారం అందించాలని, నష్టం జరిగినపుడు వెంటనే రూ.1లక్ష నుంచి రూ.5లక్షల వరకు తక్షణం సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జూలపల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామ కమ్యూనిటీ భవనం నిర్మాణంకు అడ్డంగా ఉన్న ప్రమాదకరమైన 11కేవీ విద్యుత ట్రాన్సుఫార్మరును వెంటనే తొలగించాలనే కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి జిల్లావ్యాప్తంగా ఉన్న గొర్రెకాపురులు, యాదవ, గొల్లకుర్మ కులస్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. ధర్నాలో రాష్ట్ర నాయకులు గంట రాములుయాదవ్, రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నాగరాజు, జిల్లా ప్రధానకార్యదర్శి మేకల నర్సయ్య, జిల్లా నాయకులు దారం రాజుయాదవ్, బత్తుల లింగంయాదవ్, మండల అధ్యక్షులు దాడి చంద్రమోళి, సలేంద్ర రాములుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపిలు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలు

సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు

ఏకగ్రీవంగా సిఐటియు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక




పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్, బిజెపిలు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎర్రవెల్లి ముత్యం రావు అన్నారు. సోమవారం పెద్దపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, ఇందులో 18తీర్మాణాలను ఆమోదించుకున్నట్లు తెలిపారు. ఎన్నికలకు ముందు కార్మికులకు వేతనాల పెంపు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంటు, హమాలీ, అంగన్వాడి, ఆశా వర్కర్ల, రైస్ మిల్లు, పనిగంటల తగ్గింపు తదితర సమస్యలు పరిష్కరించడానికి హామీ ఇచ్చిందని, కానీ రెండేళ్ళయినా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న సమస్యలను పరిష్కరించకుండా కొత్తకొత్త సమస్యలను తెరమీదకు తెస్తూ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తోందని దుయ్యబట్టారు. కార్మిక సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఘోరంగా విఫలమయ్యిందన్నారు. బిజెపి మతోన్మాధ రాజకీయాలను ప్రజల్లో ఎండగడుతామన్నారు. జిల్లాలో రెండులక్షల మంది కార్మికులు పనిచేస్తూన్నా ఇక్కడ డిప్యూటీ లేబర్ కమీషనర్ కార్యాలయం లేకపోవడం ఇబ్బందిగా ఉందన్నారు. రామగుండంలో మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. మహసభల సందర్భంగా సిఐటియూ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా వేల్పుల కుమారస్వామి, కార్యదర్శిగా ఎరవెళ్ళి ముతంరావు, కోశాధికారిగా రామాచారి, ఉపాధ్యక్షులుగా బిక్షపతి, శ్రీనివాస్, కొమురయ్య, వనజారాణి, సహాయ కార్యదర్శిగా జ్యోతి, సీపెల్లి రవీందర్, ఖాజా, ప్రవీణ్, అంజయ్య, అరవింద్ తదితరులు నియిమితులయ్యారు.

# ఇండ్ల స్థలాల కోసం ధర్నా

కాల్వ శ్రీరాంపూర్: ప్రభాతవార్త:



మండల కేంద్రానికి చెందిన మాస్తి కులస్తులు సోమవారం ఇళ్ల స్థలాల కోసం ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా మాస్టి ఎస్సీ కుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు దంతనపల్లి చిన్నస్వామి,జిల్లా అధ్యక్షుడు దంతనపల్లి ధర్మయ్య లు మాట్లాడుతూ.. గత 70 ఏళ్లుగా మండల కేంద్రంలో నివాస ఉంటున్న మాకు గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కాల్వ రామచంద్రారెడ్డి కొంత స్థలాన్ని కేటాయించగా అందులో నివాసము ఉంటూ జీవనంకొనసాగిస్తున్నాము.ప్రస్తుతం కాలంలో మా కుటుంబాలలో పిల్లలు పెరిగి వారికి పెళ్లిలై కుటుంబ సంఖ్య పెరగడంతో ఇరుకైన ఇళ్లలో ఉంటూ ఇబ్బందులకు గురవుతున్నాము.నిరుపేదలమైన మాకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గతంలో అధికారులను,ప్రజాప్రతినిధులను విన్నవించుకోగా అప్పుడున్న కలెక్టర్ తారూపల్లి గ్రామ శివారులోని 425 సర్వేనెంబర్ గల భూమిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను సందర్భంగా ప్రభుత్వ భూమిలో హద్దులు అధికారులు చూపించారు.నివాసాలు ఏర్పాటు చేసుకుందామని అట్టి భూమి వద్దకు వెళితే,ఆ గ్రామస్తులు అడ్డుకోవడంతో పలుమార్లు స్థానిక ఎమ్మార్వో కు,జిల్లా కలెక్టర్ కు ప్రజా ప్రతినిధులకు విన్నవించుకున్న ఫలితం లేకపోయిందని వాపోయారు.ఇటీవల ఎమ్మెల్యే విజయ రామారావు కలిసి మా గోడు విన్నవించుకోగా ఇళ్ల స్థలాల కొరకు సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.ఇట్టి భూమిలో మాకు ఇండ్ల స్థలాలను ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మాస్టి కులస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా చిలుక సతీష్ జన్మదిన వేడుకలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, యువ నాయకుడు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ జన్మ దిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆత్మీయుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సుల్తానాబాద్ ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, అనంతరం మానసిక వికలాంగుల కేంద్రంలో పిల్లలకు పండ్లు పంపిణీ చేసి కేకు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే సమస్యలపై పోరాటం తత్వం చిలుక సతీష్ దని సుల్తానాబాద్ మండలంలో ఎవ్వరికీ ఏ ఆపద వచ్చిన నేనున్నానంటూ ముందుంటే మానవతావాదని, ఉన్నత లక్షణాలు కలిగిన సతీష్ కు ఎమ్మెల్యే విజ్జన్న రానున్న కాలంలో



తగిన గుర్తింపు ఇవ్వాలని, భగవంతుడు ఆయనకు మంచి ఆరోగ్యాన్ని ప్రసాదించి మరింత సేవ చేసే ధైర్యాన్ని అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మండల రమేష్, అజయ్, కిరణ్, అనిల్, మల్లేష్, శ్రీనివాస్, వినయ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి వార్త

# గాయపడ్డ వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన బ్లూకోట్ కానిస్టేబుల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్ పరిధి ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద రోడ్డుపై పడిపోయి గాయపడ్డ వ్యక్తిని బ్లూకోట్ సిబ్బంది ఆసుపత్రికి తర లించారు. రోడ్డుపై గాయ పడిన వ్యక్తి పడిపోయి ఉండటాన్ని గమ నించిన స్థానికులు 100కు ఫోన్ చేయగానే వెంటనే స్పందించిన బ్లూకోట్ సిబ్బంది కానిస్టేబుల్ నవీన్ రావు అక్కడికి చేరుకున్నారు. వెంటనే బాధితుడిని గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. కిరణ్ ప్రజల రక్షణకై పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, 100కు సమాచారం అందిస్తే సత్వర స్పందన ఉంటుందని ఎస్ఐ ఉదయ్ అన్నారు. బాధితున్ని కాపాడిన బ్లూకోట్ సిబ్బంది ఎస్ఐ అభినందించారు.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్

పెద్దపల్లి, ప్రభాతవార్త:



గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయంలో 4వ రోజు విద్యార్థినీ విద్యార్థులకు, పాఠకులకు ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్ హాజరై సరస్వతీ మాతకు పూలదండ వేసి, ఉపన్యాస పోటీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, వివిధ పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు జిల్లా గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. విద్యార్థి దశ నుండే విద్యార్థులు గ్రంథాలయానికి రావడం అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ పోటీలకు వివిధ పాఠశాలల నుంచి 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీలకు న్యాయ నిర్ణేతలుగా టీచర్లు కె.సారయ్య, కె.వెంకటస్వామి వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సెక్రటరీ సరిత, టీచర్ ఎండి.హుస్సేన్, గ్రంథాలయ జూనియర్ అసిస్టెంట్ గఫార్, గ్రంథాలయ సిబ్బంది వై.మోళి, యూనస్ ఖాద్రీ, స్వరూప తదితరులున్నారు.

# సుల్తానాబాద్ నూతన ఎస్సైగా చంద్రకుమార్

శ్రావణ్ కుమార్ విఆర్‌కు అటాచ్

సుల్తానాబాద్, ప్రభాతవార్త



సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిహెచ్. శ్రావణ్ కుమార్ ను విఆర్ కు అటాచ్ చేస్తూ రామగుండం కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. శ్రావణ్ స్థానంలో రామగుండం సీసీఆర్ బి లో విధులు నిర్వహిస్తున్న పి. చంద్ర కుమార్ ను సుల్తానాబాద్ కు బదలీ చేశారు. ఈ మేరకు చంద్ర కుమార్ బాధ్యతలు చేపట్టనున్నారు.

# పల్లెల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాత వార్త:

గంగాధర మండలంలోని వివిధ గ్రామాల్లో రూ. 1.15 కోట్లతో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే చొప్పదండి నియోజకవర్గం లోని ప్రతిపల్లెను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని గట్టుభూత్కూర్లో రూ. 20 లక్షలు, గంగాధరలో రూ. 20 లక్షలతో నిర్మిస్తున్న ఆరోగ్య ఉప కేంద్రాల భవన నిర్మాణా నికి, వెంకంపల్లి లో రూ. 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, రూ. 5 లక్షలతో ప్రెస్ క్లబ్ నిర్మాణా పనులకు శంకుస్థాపన చేశారు. గంగాధరలో రూ. 44 లక్షలతో , మధురా నగర్ లో రూ. 11 లక్షలుతో నిర్మించిన సీసీ రోడ్లను, రూ. 11 లక్షలతో మండల కేంద్రంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ మరమ్మత్తు పనులను, మండల కేంద్రంలో రూ. 5 లక్షలతో నిర్మించిన సబ్ డివిజన్ కాంపౌండ్ వాల్, రూ. 5 లక్షలతో నిర్మించిన బతుకమ్మ ఘాట్,రూ. 5 లక్షలతో అంబేద్కర్ సంఘ భవనంలో వేసిన సీసీ ప్లాట్ ఫామ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలోని పల్లెల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. నియోజకవర్గం లోని ప్రతి పల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి, రాష్ట్రానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతామన్నారు. చొప్పదండి నియోజకవర్గం లో ఇప్పటికే ప్రభుత్వ డిగ్రీ కళాశాలను మంజూరు చేయించినట్లు తెలిపారు. నారాయణపూర్ రిజర్వాయర్ కింద ముంపునకు గురవుతున్న భూములు ఇండ్లకు సంబంధించి నిర్వాసితులకు రూ. 23.50 కోట్లు మంజూరు చేయించినట్లు



తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయనని, రానున్న రోజుల్లో నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నిలుపుతామన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రభుత్వ సంక్షేమ ప్రజల్లో ప్రచారం చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించే దిశగా పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, ఎంపీడీవో రామ్ ,మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్,బుచ్చన్న, రామిడి రాజిరెడ్డి, గంగాధర ప్రవీణ్,బుర్గు గంగన్న, రాజగోపాల్ రెడ్డి,దోర్నాల శ్రీనివాస్ రెడ్డి,సత్తు కనుకయ్య, పడితపల్లి కిషన్,తోట సంధ్య ,వేముల అంజి,రోమాల రమేష్,బాపు రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై స్పందించిన మంత్రి తుమ్మల

మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి ప్రభాతవార్త, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతు సమస్యలపై స్పందించారని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ తెలిపారు ఈ మేరకు తెలంగాణ మార్కెట్ కమిటీ చైర్మన్ ల ఫోరం ఆధ్వర్యంలో చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సహకారంతో మంత్రిని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు తెలిపారు రైతుల ఎదుర్కొంటున్న పలు సమస్యలపై మాట్లాడామని తక్షణమే మంత్రి సానుకూలంగా స్పందించారని తెలిపారు చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీకి అదనంగా అభివృద్ధి నిధులు కేటాయించాలని కోరినట్లు తెలిపారు అన్నదాతలు ఇబ్బందులు పడకుండా అన్ని రకాల సౌకర్యాలను కల్పించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులకు భరోసా ఇవ్వాలని సూచించినట్లు తెలిపారు రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధరను పొందాలని సూచించారు దళారులను ఆశ్రయించి అహర్నిశలు కష్టపడే అన్నదాతలు నష్టపోవద్దని సూచించారు నిధులను మంజూరు చేసేందుకు హామీ ఇచ్చినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రామడుగు మండల పరిధిలోని గోపాలరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మర వేణి తిరుమల తిరుపతి తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ రాష్ట్రమంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు

# ఘనంగా సహకార వారోత్సవాలు

చొప్పదండి ప్రభాతవార్త,

పట్టణంలోని వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘంలో సహకార వారోత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ రిజిస్టర్ జలాలుద్దీన్ అక్బర్ హాజరయ్యారు. సహకార వారోత్సవాలలో భాగంగా ఆదర్శవంతమైన సహకార సంఘాలలో సమావేశాలు ఏర్పాటు చేసి రైతులకు సహకార సంఘాలు అంటే ఏమిటి అవి రైతులకు అందించే సేవల ను వివరించారు.రైతులు తాము తీసుకున్న తీసుకున్న అప్పులు సకాలంలో చెల్లించాలని ఆయన రైతులకు సూచించారు. దేశంలోనే చొప్పదండి సహకార సంఘం మంచి పేరు సంపాదించిందని ఈ పేరును రైతులందరూ ఎల్లవేళలా కాపాడుకుంటూ సహకార సంఘాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి పాలకవర్గ సభ్యులను సిబ్బందిని ఆయన అభినందించారు. జిల్లా సహకార శాఖ ఈ సంఘానికి ఎల్లవేళలా తగు సూచనలు సలహాలను అందిస్తూ ముందుకు సాగడంలో తోడ్పాటును అందజేస్తుందని ఆయన తెలిపారు. రైతులు తరచూ ఒకే విధమైన పంట ను పండించడమే కాకుండా తెలంగాణ ప్రభుత్వం కొత్తగా ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహిస్తుందని పెద్ద రైతులు ముఖ్యంగా




5 ఎకరాలు అంతకంటే పైన ఉన్న రైతులను అందరూ తమ తమ భూమిలో కనీసం రెండు లేదా మూడు ఎకరాలు ఆయిల్ ఫామ్ పంటను సాగు చేసుకుని మిగతా రైతులకు అందరికీ ఆదర్శవంతంగా నిలుస్తూ అధిక లాభాలు ఆర్జించాలని సూచించారు. ప్రభుత్వం తరపున సహకార శాఖ ఆయిల్ ఫామ్ సాగులో తగు సూచనలు సలహాలు హార్టికల్చర్ డిపార్ట్మెంట్ వారితో కలిసి అందజేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ పాలకవర్గ సభ్యులు గుర్రం ఆనందరెడ్డి, నాంపల్లి మల్లయ్య, సత్తు నరసయ్య, బండారి కొమురయ్య, సంఘ కార్యదర్శి కళ్లెం తిరుపతిరెడ్డి రైతులు పాల్గొన్నారు

## పాఠశాలలను సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు

**మల్యాల, ప్రభాత వార్త** విద్యాశాఖ రాష్ట్ర పరిశీలకులుసులోచన సోమవారం మల్యాల మండలంలోని ముత్యంపేట జెడ్పి హెచ్ఎస్ పాఠశాలతో పాటు, తాటిపల్లి శివారులోని మల్యాల కస్తూర్బా పాఠశాలను సందర్శించారు, ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో తరగతి గదులు, వంటశాల , ప్లేగ్రౌండ్ ,లైబ్రరీ, పాఠశాల ఆవరణ , వాష్ రూమ్ లను పరిశీలించారు,ఆయా పాఠశాలకు చెందిన ప్రాంతాలలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉండే విధమైనా చర్యలు తీసుకోవాలని అన్నారు, మండల విద్యాధికారి జయసింహారావు, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ స్రవంతి, మహేష్ పాల్గొన్నారు



చొప్పదండి వార్త

## గురుకుల విద్యార్థులకు వైద్య పరీక్షలు

చొప్పదండి ప్రభాతవార్త,




చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు ఈ మేరకు మండల వైద్యాధికారి కీర్తన ఆదేశాలతో చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించారు విద్యార్థులను పరీక్షించి మందులను అందజేశారు పలు రుగ్మతలతో ఉన్న విద్యార్థులను గుర్తించి 87 మంది విద్యార్థులకు పరీక్షలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎల్ స్వాతి ఆసుపత్రి సిహెచ్ఓ ఎం వెంకటస్వామి ఏఎన్ఎం నల్లల పుష్పలత గురుకుల హెచ్ ఎస్ లలితఆశా వర్కర్లు వనజ సుజాత స్వరూప తదితరులు పాల్గొన్నారు

## మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**గంగాధర,ప్రభాత వార్త:** గంగాధర మండలం కురిక్యాల గ్రామానికి చెందిన భీమనాతిని సత్యవ్వ అనే మహిళ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. గంగాధర మండలంలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం కోసం అటుగా వెళుతున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రమాదాన్ని గమనించి తన వాహనాన్ని ఆపి గాయపడిన మహిళను దగ్గరుండి స్థానిక పోలీస్ వాహనంలో కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కరీంనగర్ లోని ఆసుపత్రి వైద్యులతో ఫోనులో మాట్లాడి గాయపడిన మహిళకు మెరుగైన వైద్యం అందజేయాలని ఆదేశించారు. ప్రమాదంలో గాయపడిన మహిళను స్వయంగా ఆసుపత్రికి తరలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను మండల ప్రజలు అభినందించారు.

## పరమేశ్వరుడికి శివ నామస్మరణతో పోటెత్తిన భక్తులు

వరప్రసాద శివ నాగ దేవత ఆలయంలో వేయి ప్రమిదలతో దీపాలంకరణ





**మల్యాల , ప్రభాతవార్త** మల్యాల మండలం లో పలు శివాలయాల్లో కార్తిక మాసం చివరి సోమవారం పురస్కరించుకొని భక్తుల శివనామ స్మరణలతో పోటెత్తాయి, మ్యాడం పల్లి లో శ్రీ వరప్రసాద శివ నాగ దేవత ఆలయంలో దీపారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ వ్యవస్థాపకులు అర్చకులు ఎదులాపురం భూపతి ఆధ్వర్యంలో భక్తులు ప్రతి సోమవారం శ్రీ స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలను నిర్వహించడమే కాకుండా, ఈసారి చివరి సోమవారం సాయంత్రంభక్తుల స్వహస్తాలతో 1 వేయి ప్రమిదలతో శివ లింగాకారంలో దీపాలు వెలిగించి సహస్ర దీపాలంకరణ కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు, చుట్టూ పక్కల గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు, మల్యాల శివాలయంలో భక్తుల రద్దీ మల్యాల లోని పురాతనమైన శివాలయంలో కార్తీక చివరివారం సందర్భంగా పరమశివుడిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు, ఈ సందర్భంగా ఉదయం, సాయంత్రం వేళలో భక్తులు తరలివచ్చి శ్రీ స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు తో పాటు అభిషేకాలను జరిపారు, ఆలయంలో దీపాలను వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు, కార్యక్రమంలో దూస నాగభూషణం పర్యవేక్షణలో భక్తులకు అందుబాటులో ఏర్పాట్లను చేశారు,

# మహిళలకు రక్షణ కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం

**ఎస్ఎఫ్ఐ గర్ల్స్ రాష్ట్ర కన్వీనర్ మక్కపల్లి పూజ**

**విద్యార్థినిల హక్కులకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి**

వేములవాడ టౌన్, ప్రభాతవార్త




విద్యార్థినుల రక్షణలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని ఎస్ఎఫ్ఐ గర్ల్స్ రాష్ట్ర కన్వీనర్ మక్కపల్లి పూజ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా గర్ల్స్ కన్వెన్షన్ వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా గర్ల్స్ కన్వీనర్ శ్రీ రాముల సంజన అధ్యక్షత జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజ పాల్గొని మాట్లాడుతూ మహిళలకు రక్షణ కల్పించడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. మహిళల, విద్యార్థిని ల పైన హత్యాచారాలు, మనాభంగాలు పెరిగిపోయాయని అదేవిదంగా ప్రతి నిమిషానికి మహిళ ల ఆకృత్యాలు పై జరుగుతూనే ఉన్నాయని వాపోయారు. సంక్షేమ హాస్టల్ వసతి గృహాలలో ఉన్న విద్యార్థినిలకి సానిటరీ నాప్కిన్స్ అందించాలని ప్రభుత్వాలను, ఎస్ఎఫ్ఐ అండగా ఉంటూనే ఆడపిల్లలను పుట్టనిద్దాం చదవనిద్దాం కాపాడుకుందాం అనే నినాదంతో ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో విద్యార్థినులకు అందజేస్తామన్న స్కూటీల హామీని నెరవేర్చాలని, సంక్షేమ హాస్టల్ వసతి గృహాల్లో విద్యార్థులకు ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. నిధులు కేటాయించడంలో పూర్తిగా విఫలమైందనీ, కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చి కాషాయకరణ చేయడం సరికాదన్నారు. అనంతరం 20 మందితో కన్వీనింగ్ కమిటీ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ జిల్లా కమిటీ సభ్యుడు కడారీ శివ, నాయకులు దీక్షిత , యామిని , సన, హీనా ఫ్రెడ్రోస్, నీరజ, లావణ్య, శివాని తదితరులు పాల్గొన్నారు.




## ఓటు చోరీ నిరసన కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు

చందుర్తి నవంబర్ 17 ప్రభాతవార్త



రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం హైదరాబాద్ గాంధీ భవన్ వద్ద ఓట్ చోరీకి నిరసన కార్య క్రమం చేపట్టగా ఈ కార్యక్రమంలో వేములవాడ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాత నవీన్ (లడ్డు) హాజర య్యారు. ఎన్నికల ప్రక్రియలో ఆరోపణలు ఎదురవుతున్న "ఓటు చోరీ", ఓటరు జాబి తాలలో అవకతవకలు, ప్రజాస్వామ్య నిష్పక్షపాతంపై సందేహాలను ప్రస్తావిస్తూ యువజన కాంగ్రెస్ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్, తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రిలు పొన్నం ప్రభాకర్ రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఇన్చార్జులు హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాత నవీన్ మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా, బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ఎలక్షన్ కమిషన్ తో కుమ్ముక్కై ప్రతి రాష్ట్రంలో దొంగ ఓట్ల సృష్టించి గెలవడం సరైన పద్ధతి కాదని విమర్శించారు, ఎలక్షన్ కమిషన్ బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకుని ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే రానున్న రోజులలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి దొంగ ఓట్లను గుర్తించి బహిర్గతం చేస్తామని హెచ్చరించారు, ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సుభాష్ నగర్‌లో సిసి రోడ్డు,డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ పట్టణంలోని సుభాష్ నగర్ 8 వార్డులో జరుగుతున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్ మాట్లాడుతూ సుమారు 13 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ పనులు చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చొరవతో పనులు చేయడం జరుగుతుందని,వేములవాడ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పనులకు తీసుకెళ్లడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమురయ్య, నాయకులు తోట రాజు, వనపర్తి శంకర్, ఫిరోజ్, రాజు తదితరులు ఉన్నారు.

## బీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న మణిపూర్ సబ్ కలెక్టర్

వేములవాడ, ప్రభాతవార్త:



వేములవాడ శ్రీ పార్వతి రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ బీమేశ్వర స్వామివారిని మణిపూర్ సబ్ కలెక్టర్ విద్యామారి శ్రీధర్ సోమవారం దర్శించుకున్నారు. సబ్ కలెక్టర్‌ను ఆలయ ఈవో ఎల్.రమాదేవి మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలికారు. ఆలయ విశేషాలను వివరించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారికి తీర్థ ప్రసాదాలు అందించారు. వారి వెంట ఏఈఓ గోవిందుల అశోక్ కుమార్, పర్యవేక్షకులు రాజేందర్, శ్రీకాంతచార్యులు, జూనియర్ అసిస్టెంట్ సింహాచారి తదితర ఆలయ సిబ్బంది ఉన్నారు.

## భీమన్న క్షేత్రం... భక్తజన సంద్రం

**- స్వామివారిని దర్శించుకున్న 40వేల మంది భక్తులు**

వేములవాడ, ప్రభాతవార్త:





వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అనుబంధ ఆలయం బీమన్న క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. సోమవారం కావడంతో భారీ సంఖ్యలో భక్తులు స్వామివారి దర్శనానికి తరలి వచ్చారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణాలన్ని కిక్కిరిసిపోయాయి. భక్తుల రద్దీతో క్యూలైన్లన్నీ నిండిపోయాయి. స్మావివారి దర్శనానికి 4గంటల సమయం పట్టింది. భక్తులు క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకొని కోడె మొక్కులు చెల్లించుకున్నారు. నిత్య కల్యాణాలు, సత్యనారాణ వ్రతాలలో పాల్గొన్నారు. దాదాపు 40వేల పైచిలుకు భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ఆలయ అధికారులు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాటు చేశారు.

## వేములవాడ ఏరియా ఆసుపత్రిని సందర్శించిన ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ టీం

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రి ని ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ టీం సభ్యులు శ్రీమతి రాధిక మరియు శ్రీకాంత్ లు సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న సేవలు, అందుబాటులో ఉన్న సౌకర్యాలు,పరికరాలు మరియు పరిశుభ్రత తో పాటు డాక్టర్ల అందుబాటు తదితర వివరాలను సూపరిండెంట్ డా. పెంచలయ్య ను అడిగి తెలుసుకుని ప్రత్యక్షంగా ఆస్పత్రి మొత్తం తిరిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో రోగులకు అందుతున్న సేవలు, ఆస్పత్రిలో పరిశుభ్రతను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సుభాషిణి, తిరుపతి, రవీందర్ మరియు ప్రణతిలు ఇతర నర్సింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## బూత్ అధ్యక్షుల సమ్మేళనం విజయవంతం చేయండి

**పట్టణ బీజేపీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్**

వేములవాడ టౌన్, ప్రభాతవా



కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జరిగే కేంద్రమంత్రి బండి సంజయ్ పర్యటన విజయవంతం చేయాలని పట్టణ బిజెపి పార్టీ అధ్యక్షులు రాపల్లి శ్రీధర్ కోరారు. వేములవాడ పద్మ శాలి సత్రంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి కార్యక్రమాలలో భాగంగా పార్లమెంట్ పరిధిలో నిర్వహిస్తున్న ఎనిమిది కిలోమీటర్ల పాదయాత్రలో పాల్గొనడానికి బండి సంజయ్ సిరిసిల్లకు రాబోతున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం సిరిసిల్లకు పెద్ద ఎత్తున తరలి వెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ నెల 19న హుజురాబాద్‌లో రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించే బూత్ అధ్యక్షుల సమ్మేళనానికి రాష్ట్రాధ్యక్షుడు హాజరవుతున్నందున, ఈ కార్యక్రమానికి కూడా పెద్ద ఎత్తున బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ముందున్న రెండు ముఖ్య కార్యక్రమాలను విజయవంతం చేయడం కోసం ప్రతి కార్యకర్త చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టణ బీజేపీ కమిటీ నాయకులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# ధాన్యం తక్కువ ధరకే దళారులకు అమ్మాల్సిన దుస్థితి

వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం

కలెక్టరేట్ ఎదుట నిరసన, వినతి అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:



పంట చేతికొచ్చి మార్కెట్‌లో తూకానికి సిద్ధంగా ఉన్నా, కొనుగోళ్లు ప్రారంభించకపోవడంతో దళారులకు తక్కువ ధరకే ధాన్యం అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడుతోందని బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి పల్లె సదానందం అన్నారు. రాష్ట్ర రైతులకు యాసంగి బోనస్ బకాయిలు వెంటనే చెల్లించి, కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తూకంవేసేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వ నిరక్ష్య వైఖరికి నిరసనగా సోమవారం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం అధికారులకు వినతి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం రాజకీయాలపైనే దృష్టి సారించకుండా, రాష్ట్రంలో నెలకొన్న పత్తి కొనుగోళ్ల సంక్షోభంపై, కాంగ్రెస్ ప్రభుత్వము చర్యలు తీసుకోవాలని సూచించారు. మరోవైపు పత్తిని విక్రయించే రైతులకు కపస్ మ్కొబెల్ యాప్ నిబంధన సడలించాలని, రైతులు పత్తి ఎప్పుడు తీసుకువస్తే అప్పుడు కొనుగోలు చేసే అవకాశం ఇవ్వాలన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇప్పుడు రైతులను దగా చేస్తున్నదని విమర్శించారు. జిన్నింగ్ మిల్లులపై ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరి వలన మిల్లులు ప్రారంభంకాకపోవడం రైతుల విక్రయాలకు ఆటంకంగా మారిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి మోటం నర్సింగం, జంగ చక్రాధారరెడ్డి, శివంగారి సతీష్, సోషల్ మీడియా కన్వీనర్లు అక్కెపల్లి క్రాంతికుమార్, వెల్లంపల్లి శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు శిలావేరు ఓదెలు, భూషణవేణి శ్రీనివాస్ గౌడ్, పర్శ సమయ్య, మొర మనోహర్, మంథని కృష్ణ, కసనగొట్టు విజయ్, బండ కరుణాకర్, జెట్టి రాజు, సాయి, పెండ్యాల కుమార్, రెవెల్లి సందీప్, కొప్పుల శ్రీను, వేల్పుల లక్ష్మీనారాయణ, ముస్త్యాల సంతోష్, బొంకురు సాగర్ తదితరులున్నారు.

# మంథని వార్త

# వృద్ధుల పోషణ బాధ్యత పిల్లలదే

## సీనియర్ సివిల్ జడ్జి వి. భవాని

మంథని రూరల్ ప్రభాతవార్త:



వృద్ధుల పోషణ బాధ్యత పిల్లలదేనని సీనియర్ సివిల్ జడ్జి వి.భవాని అన్నారు. సోమవారం మంథని కోర్టు ప్రాంగణంలో వృద్ధుల సంక్షేమ చట్టం 2007 పై మండల న్యాయ సేవా అధికార సమితి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవా సమితి అధ్యక్షులు సీనియర్ సివిల్ జడ్జ్ వి. భవాని మాట్లాడుతూ అరవై సంవత్సరాలు పై బడిన వృద్ధ తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లల్లేదే అని, మన తల్లిదండ్రుల పోషణను విస్మరించిన పిల్లలకు తల్లిదండ్రుల ఆస్తి చెల్లదని, ఇదివరకే తల్లిదండ్రుల ఆస్తి పొంది ఉన్నట్టేయితే తిరిగి యాజమాన్యపూ హక్కులు తిరిగి తల్లిదండ్రులకు చెందే విధంగా చట్టంలో పొందుపరిచారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కె విఎల్ న్. హరిబాబు మాట్లాడుతూ నిరక్ష్యానికి గురైన వృద్ధులు స్థానిక ఆర్ డి ఓ కి పిర్యాదు చేయడం ద్వారా పోషణ బాధ్యత చట్టబద్ధమైన హక్కులు పొందవచ్చని పేర్కొన్నారు ఉపాధ్యక్షులు కె. రగోత్తం రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రుల పోషణ బాధ్యత పిల్లలదని ఇది నైతిక అంశం అని సమాజంలో కుటుంబ వ్యవస్థ తిరోగమన. దశలో ఉందని దీన్ని ఆపాల్సిన బాధ్యత ప్రతి పౌరులపైన ఉందన్నారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎం. సయేందర్ రెడ్డి, సీనియర్ న్యాయవాది చంద్రశేఖర్, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ ప్రధాన కార్యదర్శి చందుపట్ల సుధాకర్ రెడ్డి, సింగరేణి కాలరీస్ పెన్షనర్ అసోసియేషన్ అధ్యక్షులు పోరెడ్డి వెంకట్ రెడ్డి, న్యాయవాదులు, సత్యనారాయణ, కటకం శ్రీనివాస్, శశి భూషణ్ కాచే, వ్యాస్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టుకు లో మంథని వీధి కుక్కల బెడదపై విచారణ

మంథని రూరల్ ప్రభాతవార్త;

మందనిలో వీధికుక్కల బెడద పై సోమవారం రాష్ట్ర హైకోర్టులో విచారణ జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. మంథని మున్సిపల్ పరిధిలోని పలు వార్డుల్లో వీధి కుక్కల బెడద విషయంలో హైకోర్టులో మంథని మాజీ ఉప సర్పంచ్, హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ, కొల్లూరు సమ్మయ్య దాఖలు అయిన రిట్ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు ప్రతివాదిగా ఉన్న జిల్లా కలెక్టర్ కు మంథని మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు జారీ చేస్తూ కేసును డిసెంబర్ 8వ తేదీకి వాయిదా వేసినట్టు పిటిషనర్ హైకోర్టు న్యాయవాది ఇనుముల సత్యనారాయణ తెలిపారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో వీధి కుక్కలు స్వైర విహారం చేస్తూ రాత్రి అంతా మొరుగుతూ ప్రజలకు ఇబ్బందులు కలిగించడమే కాకుండా దారిన వెళ్తున్న వారిని కరుస్తూ పలువురిని ఆందోళన గురి చేస్తున్నాయని కొటేషన్ లో పేర్కొన్నారు. ఉస్మాన్ పుర, దొంతుల వాడ, రావుల చెరువు కట్ట, విశ్వ బ్రాహ్మణ వీధి, రజక వాడ లో పెద్ద ఎత్తున కుక్కలు గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయ బ్రాంతుల కు గురి చేస్తు, ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వీధి కుక్కల విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు మంథని మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదులు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు. హైకోర్టు విచారణ తర్వాత జిల్లా కలెక్టర్ కు మంథని మున్సిపల్ కమిషనర్ కు నోటీసులు జారీ చేస్తూ కేసును డిసెంబర్ 8 కి వాయిదా వేసినట్టు పిటిషనర్ తెలిపారు.

# 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఈ నెల 19న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణుగోపాల్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టరేట్ ఆవరణంలోని సమావేశ మందిరంలో ఉదయం 10:30 గంటల నుండి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవ వేడుకలు నిర్వహింస్తున్నామని, పెద్దపల్లి జిల్లాలోని వయవృద్ధులందరూ సకాలంలో విచ్చేసి అంతర్జాతీయ వయవృద్ధుల దినోత్సవ వేడుకలలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయగలరని జిల్లా సంక్షేమ అధికారి పి.వేణుగోపాలరావు ఆ ప్రకటనలో తెలిపారు.

# నషా ముక్త్ భారత్ అభియాన్ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో నషా ముక్త్ భారత్ అభి అని వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం సమీకృత లిజిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి నషా ముక్త్ భారత్ అభియాన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి మాదక ద్రవ్యాల వాడటం వల్ల కలిగే నష్టాలను, మాదక ద్రవ్యాల నుంచి కోలుకునే మార్గాలను విస్తృతంగా ప్రచారం చేసేందుకు భారత్ అభియాన్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ ఇన్చార్జి కవిత, పుష్పలత, హౌసింగ్ పీడీ రాజేశ్వర్, డిసిహెచ్ఎస్ శ్రీధర్, సూపరిండెంట్ రాజయ్య, డిసిపిఓ జితేందర్, ఫీల్ రెస్పాన్స్ ఆఫీసర్ స్వర్ణలత, కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ఖని కార్మికుడి తనయకు బంగారు పతకం

ఏఐ-ఎంఎల్‌లో ప్రతిభ మెరిపించిన కైలాస మోనా

గోదావరిఖని,ప్రభాత వార్త:



జేఎన్‌టీయూ పరిధిలోని అఫిలియేటెడ్ కాలేజీలన్నింటిలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ హుజురాబాద్ కిట్స్ ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థిని కైలాస మోనా బీ.టెక్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మెషీన్ లెర్నింగ్ విభాగంలో గోల్డ్‌మెడల్ సాధించింది. సింగరేణి ఆర్‌జీ-3 ఏరియా ఓసీపీ2లో డ్రైవర్‌గా పనిచేస్తున్న కైలాస లక్ష్మీకాంతరావు-సంధ్యారాణి దంపతుల కుమార్తె మోనా చిన్ననాటి నుంచే చదువులో చురుకుదనంతో ముందంజలో ఉన్నట్లు కుటుంబసభ్యులు తెలిపారు.తన ప్రతిభను మొదటగా నాల్గో తరగతిలోనే రుజువుచేసిన మోనాను స్కూల్ యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించి తల్లిదండ్రులను సత్కరించిన సందర్భాన్ని వారు గుర్తుచేసుకున్నారు. ఏఐ-ఎంఎల్ కోర్సులో అడ్మిషన్ తీసుకున్నప్పటి నుంచే పట్టుదలతో పాఠ్యాంశాన్ని లోతుగా అర్థం చేసుకుంటూ, అధ్యాపకుల మార్గదర్శకతతో పాటు స్వయంగా గూగుల్ ద్వారా పరిజ్ఞానాన్ని విస్తరించుకుందని కుటుంబ సభ్యులు చెప్పారు.మోనా మాట్లాడుతూ డిపార్ట్‌మెంట్ హెడ్, అధ్యాపకుల ప్రోత్సాహం, తల్లిదండ్రుల మద్దతు కృత్రిమ మేధస్సు రంగంలో ముందుకు సాగేందుకు నన్ను ప్రేరేపించాయి. అక్కయ్య, మేనమామలు, సహోధ్యాయులు అందించిన ధైర్యం నాకు బలమైంది" అని వెల్లడించింది.కిట్స్ కాలేజీ యాజమాన్యం మోనా విజయాన్ని ప్రశంసిస్తూ త్వరలో జరిగే విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో బంగారు పతకం ప్రదానం చేయనున్నట్లు తెలిపింది.

# అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలి


## అదనపు కలెక్టర్ డి.వేణు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండిరగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని లిఅదనపు కలెక్టర్ డి.వేణులి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్ డి.వేణు సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వామన్ రావు దంపతుల హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే దంపతులను విచారించిన సిబిఐ

మంథని ప్రభాతవార్త:



దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన వామన్ రావు నాగమణి దంపతుల దారుణ హత్య కేసులో సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ తో పాటు ఆయన సతీమణి పుట్ట శైలజ ను సిబిఐ అధికారులు విచారించారు. రామగుండం కమిషనరేట్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఛాంబర్ లో సిబిఐ అధికారులు విచారణ జరి పారు.వామన్‌రావు దంపతుల హత్య కేసులో సీబీఐ అధికారులు పుట్ట మధు తో పాటు ఆయన సతీమణి కి నోటీసులు పంపించి విచారించారు. మధ్యాహ్నం మూడు గంటల నుండి దాదాపు రెండు గంటలపాటు విచారణ వివిధ అంశాల పైన చేసినట్టు తెలిసింది. ఈ హత్య కేసులో మాజీ ఎమ్మెల్యే ను సిబిఐ అధికారులు విచారణ జరపడంతో మంథని ప్రాంతంలో మరోసారి చర్చినియాశమైంది.

# ఆర్‌జీ-1లో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం

గోదావరిఖని, ప్రభాత వార్త:

సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్.జి-1 ప్రాంతంలో ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రముఖ ఆయుర్వేద నిపుణుడు, మాత రిసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (హైదరాబాద్) వ్యవస్థాపకుడు డా. విశ్వనాథ మహర్షి సారథ్యంలో ఈ నెల 19వ తేదీ బుధవారం, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్‌లో శిబిరం జరుగనుంది.

# కాంగ్రెస్ తోనే పేదల సొంతింటి కల నెరవేరింది

**ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**ధర్మారంలో ఇందిరమ్మ ఇల్లు నూతన గృహప్రవేశం**

**లబ్ధిదారులకు నూతన వస్త్రాలను అందజేత**

**కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:**

కాంగ్రెస్ ప్రభుత్వం తోనే పేదల సొంతింటి కల నెరవేరిందని,ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు సంతోషంగా ఉన్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో ఇప్ప శిరీష,వేణు దంపతులకు నూతనంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకొని గృహప్రవేశ కార్యక్రమం అంగరంగ వైభవంగా చేసుకున్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు ప్రభుత్వ విప్ నూతన వస్త్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో ముందుకు సాగుతుందన్నారు. పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తుందని అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంతింటి కల



కోసం ఎదురుచూస్తూ కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో తమ కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, ఏఎంసీ చైర్మన్ ఎల్లయ్య, వైస్ చైర్మన్ ప్రభాకర్, సింగిల్ విండో చైర్మన్ నరసయ్య, తహసిల్దార్ వరలక్ష్మి, ఎంపీడీవో స్నిగ్ధ,సీనియర్ నాయకులు రుక్మిణి,రషీద్,రవి, బాపురెడ్డి,డైరెక్టర్లు వెంకన్న, నాగభూషణం, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువులో అక్రమంగా భావి తవ్వకం

**అడ్డుకున్న పోలీసులు**

**చందుర్తి నవంబరు 17 : ప్రభాతవార్త**

చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులోని కొత్త చెరువులో గ్రామానికి చెందిన ఓ మాజీ ప్రజా ప్రతినిధి కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి అక్రమంగా రాత్రి వేళలో వ్యవసాయ వ్యవసాయ బావిని తవ్వించడంతో గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామ శివారులోని కొత్త చెరువులో సర్వేనెంబర్ 207 లో గత మూడు రోజుల క్రితం బావిని తవ్వించేందుకు జెసిబి ని ఏర్పాటు చేశాడు. దీంతో గ్రామస్తులు అడ్డుకొని పోలీసులకు సమాచారం అందించడంతో పనులను నిలిపివేశాడు. తిరిగి సోమవారం రాత్రి బావిని తవ్వించేందుకు పనులు ప్రారంభించగా గ్రామస్తులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి చేరుకొని పనులను నిలిపివేశారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి మూడు రోజుల క్రితం చెరువులో అక్రమంగా బావిని తవ్వించడం తిమ్మాపూర్ ఆశిరెడ్డిపల్లి రామన్నపేట, అనంతపల్లి గ్రామాల్లో చర్చనీయాంశంగా మారింది. చెరువులో ప్రస్తుతం కొంత మేర నీరు ఉండటంతో ఆ మూడు గ్రామాల్లోని వ్యవసాయ బావుల్లో, బోర్లలో నీటి కొరత లేకుండా ఉంది. అక్రమంగా చెరువులో బావి తవ్వడంతో పొలాలకు నీటిని మళ్లిస్తే చెరువులో ఉన్న కాస్త నీటి నిల్వాలు అడుగంటితే అటు బోర్లతో పాటు పొలాల్లోని బోరు బావుల్లో భూగర్భ జలాలు ఇంకి పోయి బోర్లు అడుగంటే ప్రమాదం పొంచి ఉందని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ, ఇరిగేషన్, విద్యుత్తు అధికారులు అక్రమ బోరు బావులను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. ఈ విషయమై చందుర్తి తాసిల్దార్ భూపతిని వివరణ కోరగా చెరువులో భావి తవ్వడానికి ఎవరికీ అనుమతి ఇవ్వలేదని, చెరువుల్లో బావులు తవ్వరాదన్నారు. మంగళవారం బావిని తవ్వే ప్రాంతానికి సర్వేయర్ ను పంపిస్తామని పేర్కొన్నారు.

## జాబితాపూర్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులుగా గంగాధర్

**జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలం రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో సోమవారం శ్రీ రాజరాజేశ్వర మున్నూరు కాపు సంఘం సభ్యుల ఏకగ్రీవ ఎన్నికల లో అధ్యక్షులుగా చిత్తారి గంగాధర్,ఉపాధ్యక్షులుగా అరే రాయరాం, క్యాషియర్ గా ఆరే రాజిరెడ్డి రైటర్ గా కొలగాని నరేష్, కార్యవర్గ సభ్యులుగా కొక్కు శ్రీనివాస్, ఆదే నరేష్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులుగా ఎన్నుకున్న మున్నూరు కాపు ఆత్మీయులకు కృతజ్ఞతలు తెలియజేసి సంఘ అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోడేటి లింగారెడ్డి,కొక్కు తిరుపతి,అరే తిరుపతి,అరే గంగన్న,గాజుల రాజిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## 25లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలి

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** ఈనెల 25 లోపు చేప పిల్లల సరఫరాకు ఆసక్తి గలవారు దరఖాస్తు సమర్పించాలని జిల్లా మత్స్యశాఖ అధికారి పి నరేష్ కుమార్ నాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 202526 సంవత్సరానికి చేప పిల్లల పంపిణీ కొరకు ఆసక్తి గల చేప పిల్లల సరఫరాదారులు పెద్దపల్లి జిల్లా టెండర్లలో పాల్గొనుటకు ఆన్ లైన్ లో ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పెద్దపల్లి జిల్లాలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరము అనగా 202526 సంవత్సరానికి చేపపిల్లల సరఫరా నిమిత్తము ప్రొక్యూర్మెంట్ ప్లాట్ ఫాం, తెలంగాణ ద్వారా బిడ్లు ఆహ్వానించడం జరిగిందని అన్నారు. నవంబర్ 18 నుండి బీడ్ డాక్యుమెంట్లను డౌన్లోడ్ చేసుకోవచ్చుని, నవంబర్ 19న ప్రీ బీడకు సంబందించిన మీటింగ్ అదనపు కలెక్టర్, స్థానిక సంస్థలు పెద్దపల్లి గారి చాంబర్ లో జరుగుతుందని, నవంబర్ 21 ఉదయం 10:30 గంటల నుంచి నవంబర్ 25 మధ్యాహ్నం మూడు గంటల వరకు బిడ్ దాఖలు చేయవచ్చుని ఆ ప్రకటనలో తెలిపారు.

## అంతర్గాంలో ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

**రైతు సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం : మనాలి ఠాకూర్**

**గోదావరి ఖని, ప్రభాత వార్త:**



రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆదేశాల మేరకు ఆయన సతీమణి మనాలి ఠాకూర్ అంతర్గాం మండలంలోని అకెనపల్లి, సోమనపల్లి, బ్రాహ్మణపల్లి, గోలివాడ, పెద్దంపేట, కుక్కలగూడూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ వడ్ల కొనుగోలు కేంద్రాలను రైతుల చేతుల మీదుగా ప్రారంభించారు.రైతు సంక్షేమాన్ని ప్రాధాన్యంగా తీసుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ధాన్యం కోతలు లేకుండా, న్యాయమైన మద్దతు ధరతో వడ్ల కొనుగోలును వేగవంతం చేస్తోందని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో రైతులు, ఐకేపీ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

**ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి**

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

మల్లిఖార్జున స్వామి జాతర సందర్భంగా మొక్కలు చెల్లించుకోవటానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని ధర్మపురి సిఐ రామ్ నరసింహారెడ్డి ఆలయ కమిటి నిర్వాహకులకు సూచించారు.ఈ నెల 26 వ తేదీ నుండి డిసెంబర్ 18వ తేదీ వరకు అది,బుధవారా ల లో జరగనున్న శ్రీ మల్లికార్జున (దొంగ మల్లన్న)స్వామి జాతర ఏర్పాట్లను సోమవారం సి ఐ పరిశీలించారు. జాతర లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు,దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తుల వాహనాలకు పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసి ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. వెంట ఎస్ ఐ ఎం కృష్ణసాగర్ రెడ్డి,మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్,ఆలయ కమిటీ చైర్మన్ తమ్మల్ల శాంతయ్య,ఇ వో విక్రమ్,గ్రామ కమిటీ సిద్దెంకి మల్లారెడ్డి జాతర ఉత్సవ కమిటీ సభ్యులు బండారి గంగాధర్,మామిడిపల్లి రాజేందర్,ఆవారి లచ్చన్న,లంబ లస్మయ్య, నస్పూరి మల్లయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.






## కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయిస్తేనే మద్దతు ధర లభిస్తుంది

**ధర్మపురి, ప్రభాతవార్త**



రైతులు పండించిన ధాన్యాన్ని వరి కొనుగోలు కేంద్రాల్లో విక్రయిస్తేనే ప్రభుత్వం అందించే మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య అన్నారు. డీసీఎంఎస్ ఆధ్వర్యంలో మండలంలోని దోనూర్,తీగల ధర్మారం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సోమవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో హమాలీల కొరత లేకుండా చూడాలని అలాగే రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఆరుంగాళం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళాలకు విక్రయించి మోసపోకూడదని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంఘ నర్సింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుముల లక్ష్మణ్, ఆయా గ్రామాలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ కు ఘనంగా నివాళులు

**భారత సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు**

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



కొత్త బస్టాండ్ లో గల సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి ఐక్యత మార్చ్ సందర్భంగా సోమవారం పూలమాలవేసి భారత సురక్ష సమితి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సర్దార్ పటేల్ చేసిన కృషి వల్లనే ఈరోజు మనము సమైక్య భారతదేశాన్ని చూడగలుగుతున్నామని దేశంలోని 562 స్వదేశీ సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసి ఇండియన్ బిస్మార్క్ గా పిలువబడినాడని స్వతంత్రానంతరము భారతదేశానికి తొలి ఉప ప్రధానిగా హోం మంత్రిగా సేవలందించాడని నిజాం నిరంకుశ పరిపాలన నుండి సైనిక చర్య ద్వారా తెలంగాణకు విముక్తి కల్పించి మనకు స్వేచ్ఛ వాయువులను ప్రసాదించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్ సురక్ష సమితి ఉపాధ్యక్షులు వేముల పోచమల్లు కార్యదర్శి సింగం గంగాధర్ బాసెట్టి ప్రభాకర్ కొత్తకొండ బాలన్న నరేందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# వరి కోతకు యంత్రాల కొరత.. రైతులకు తప్పని తిప్పలు

◆చైన్ కోత యంత్రానికి గంటకు రూ.3500 వరకు వసూలు

◆యంత్రాల వద్ద రైతుల పడిగాపులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఖరీఫ్ వరికోతల సీజన్‌లో వరి కోతలు ప్రారంభమై యంత్రాలకు డిమాండ్ పెరగడంతో పాటు యంత్రాల కొరత ఏర్పడుతోంది. ఇటీవల కురిసిన మొంథా తుఫాన్ కారణంగా పొలం మడుల్లో నీరు నిలిచి ఉండటంతో టైర్ల మిషన్లు నడవకపోవడం, బెల్ట్ మిషన్లు అవసరం మేర అందుబాటులో లేకపోవడంతో రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మండల వ్యాప్తంగా 20 వేల ఎకరాల్లో వరి పంట సాగు కాగా ఒకేసారి వరి పంట చేతికి రావడంతో యంత్రాలకు డిమాండ్ పెరిగింది.దీంతో ఇదే అదునుగా భావించిన యంత్రాల నిర్వాహకులు గంటకు రూ.2 వేల నుండి 3 వేల రూపాయల పైనే డిమాండ్ చేస్తుండడంతో అన్నదాతలు చేసేదిలేక అడిగినంతా ఇస్తూ మిన్నకుండిపోతున్నారు.పంట సాగు నుండి నూర్పిడి వరకు రైతులకు తిప్పలు తప్పడం లేదు ప్రకృతి వైపరీత్యాలు వరి కోత యంత్రాల కొరత కారణంగా అదనపు ఆర్థిక భారం పడుతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై వరి కోతలు ఊపందుకోవటం విస్తీర్ణం మేర వరి కోత యంత్రాలు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్న చందంగా తయారైంది రైతు పరిస్థితి మొన్నటి వరకు యూరియా కొరతతో ఇబ్బందులు పడ్డ రైతులు పంట కోతకు వచ్చిందని సంతోషించేలోపు మొంథా తుఫాన్ ప్రభావంతో పొలాలు నేల రాలి నష్టం జరిగింది. మండల వ్యాప్తంగా వరి పంటలు ఒకేసారి కోతలకు రావడంతో వరి కోత యంత్రాలకు డిమాండ్ భారీగా పెరిగింది. దీంతో టైర్ల మిషన్, మరికొన్ని ప్రాంతాల్లో బురదగా ఉన్న ప్రాంతాల్లో బెల్టుమిషన్లు వాడేవారు. అయితే ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పొలాల్లో నీరు ఉండడంతో టైర్ల మిషన్ల ద్వారా వరి కోత చేసేందుకు వీలు కాక చాలా మంది రైతులు బురదలో తిరిగే బెల్టు మిషన్ల పై ఆధారపడ్డారు. దీని వల్ల ఉన్న అరకొర బెల్టుమిషన్లతో రైతులు రాత్రింబవళ్లు పంటలను కోస్తున్నారు.యంత్రాల కొరతను గమనించిన నిర్వాహకులు రేట్లు పెంచేశారు.టైర్ల వరి కోత యంత్రం గంటకు 1800 నుండి 2000 వరకు వసూలు చేస్తున్నారు.చైన్ వరి కోత యంత్రం 3 వేల నుండి 3 వేల ఐదు వందల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు యంత్రాల కొరత కారణంగా అడ్వాన్స్ ఇస్తామన్న వరి కోత యంత్రాలు దొరకడం లేదని యంత్రాల వద్ద పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



11 ఎకరాల వరి సాగు చేశాను. పంట చేతికందే సమయానికి తుఫాన్ వచ్చింది. తుఫాన్ వల్ల సాగు చేసిన పంట కొంత నీటమునిగి నష్టం వాటిల్లింది కొంత పంట కోశాను ఇంకా కొయ్యవలసి ఉన్నది ఉన్న వరిని కొస్తామంటే యంత్రాలు దొరుకుతలేవు యంత్రాల కోసం నిరీక్షి ంచాల్సి వస్తుంది.

**పుట్టపాక సత్యం రైతు లోత్తునూర్**

# విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్

మెట్ పల్లి,ప్రభాతవార్త:





ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెనూ ప్రకారం విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. పట్టణంలోని మహాత్మ జ్యోతీ బాపులే బాలుర రెసిడెన్షియల్ పాఠశాలను ఎమ్మెల్యే సంజయ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేసారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు,అవసరాలు వివరంగా తెలుసుకున్నారు.వంటశాలను పరిశీలించి,భోజన నాణ్యతలో ఎలాంటి లోపాలు లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. పాఠశాల ప్రాంగణం, హాస్టల్ గదులను పరిశీలించి, పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు.పాఠశాలలో ఉన్న ఖాళీల భర్తీ,బోధన నాణ్యత గురించి ప్రిన్సిపాల్ ను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు.అలాగే పాటశాలలో హాజరు పట్టికలు, రికార్డులను పరిశీలించి ప్రతి విద్యార్థి హాజరుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థులు మెరుగైన పాఠాలు నేర్చుకుని మంచి భవిష్యత్తు సాధించాలని ఎమ్మెల్యే అన్నారు.ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపిపి మారు సాయిరెడ్డి, తదితరులు ఉన్నారు.

# ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలి

■ ప్రమాదాల నివారణకు కసరత్తు

■ రామగుండం సిపి అంబర్ కిషోర్

**ఎద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదాలకు గురై ఎన్నో కుటుంబాలు మనోవేదనకు గురవుతున్నాయని, కుటుంబాలు దెబ్బతింటున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను గుర్తు పెట్టుకొని ప్రజల్లో భద్రతపై అవగాహన తప్పనిసరిగా పెరగాలని రామగుండం సిపి అంబర్ కిషోర్ తెలిపారు. రాజీవ్ రహదారిపై తరుచూ రోడ్డు ప్రమాదాల వలన ప్రజల ప్రాణాల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రమాదాల నివారణకు చర్యలకు అరైవ్.. అలైవ్ కార్యక్రమంలో భాగంగా సిపి అంబర్ కిషోర్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్, హెచ్‌కెఆర్ అధికారులతో కలిసి గోదావరిఖని బి గెస్ట్ హౌస్‌లి మూల మలుపు, ఇందారం క్రాస్ రోడ్ వద్ద బ్లాక్ స్పాట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా మూలమలుపు వద్ద ఏర్పాటు చేస్తున్న ఐలాండ్‌ల ఏర్పాటు డిజైన్, గతంలో ప్రమాదాలు జరగడానికి గల కారణాలు, ప్రమాదాల నివారణ చర్యలు, రేడియం బ్లింకర్స్, స్టడ్స్, సిసి కెమెరాల ఏర్పాటు, ప్రమాద స్థలాల గుర్తింపు, తదితర అంశాలపై అధికారులతో చర్చించి దిశా నిర్దేశం చేశారు. రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి ప్రమాదాలపై క్షేత్ర స్థాయిలో బ్లాక్ స్పాట్ లను సందర్శించి, కారణాలపై సమీక్షా జరిపి నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. సిపి మాట్లాడుతూ మద్యం సేవించి



వాహనం నడపడం, రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిరక్ష్యప్లు చర్యలే ఈ ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు. ట్రాఫిక్ నియమాలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అరైవ్.. అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి, ప్రమాదరహిత రామగుండం కమీషనరేట్‌గా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టం చేశారు. అరైవ్ అలైవ్ ద్వారా విద్యార్థుల్లో, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడమే కాకుండా, ట్రాఫిక్ నియమాలను పాటించాల్సిన అవసరాన్ని కూడా స్పష్టంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రామగుండం ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వర్ రావు, రోడ్డు సేఫ్టీ టీమ్ ఇన్‌స్పెక్టర్ రమేష్‌బాబు, మంచిర్యాల ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, ఎస్ఐలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు

# పటిష్ట కార్యాచరణ సిద్ధం చేయాలి

## కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**ధర్మారం మండలంలోని వివిధ ప్రాజెక్టుల కింద చేపట్టిన ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధర్మారం మండలానికి సంబంధించి నీటిపారుదల పనులపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లా డుతూ ధర్మారం మండలం బొమ్మారెడ్డి పల్లి గ్రామంలో నూతనంగా రెండు కాల్వలు నిర్మిస్తే మిగిలిన భూమికి సాగునీరు అందే అవకాశం ఉందని, దీనికి సంబంధించి సర్వే పూర్తి చేసి భూ సేకరణ ప్రతిపాదనలు, సిద్ధం చేయాలని అన్నారు. ధర్మారం మండలంలో నీటి పారుదల ప్రాజెక్టు సంబంధించి ఆయకట్టు సాగు నీరు అందించేందుకు వీలుగా అవసరమైన కాల్వల నిర్మాణానికి పెండిరగ్ భూ సేకరణ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# రాజన్న సిరిసిల్ల డ్రైవర్లకు కేటీఆర్ భరోసా

**జిల్లాలో ఉన్న ఆటో అన్నలకు రూ. 5 లక్షల ప్రమాద బీమా నేనే కడుతా**

**బాకీ పడిన 24 వేల బాకీ వెంటనే చెల్లించాలి**

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త:**

కేటీఆర్ మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్ల అందరికీ 5 లక్షల రూపాయల ప్రమాద బీమా కోసం అవసరమైన ప్రీమియంను తానే చెల్లిస్తానని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఆటో డ్రైవర్లతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సోమవారం తెలంగాణ భవన్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన రాష్ట్రంలో ఆటో డ్రైవర్లపై కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గత కేసీఆర్ ప్రభుత్వం ఆటో కార్మికులకు అండగా ఉన్నదని గుర్తు చేస్తూనే, ప్రస్తుత ప్రభుత్వం డ్రైవర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకోలేక, వారి సంక్షేమానికి చిత్తశుద్ధి చూపడం లేదని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం అసంఘటిత రంగంలోని డ్రైవర్లందరికీ, కేవలం ఆటో డ్రైవర్లకే కాకుండా, రైతు బీమా తరహాలోనే రూ. 5 లక్షల ప్రమాద బీమా (యాక్సిడెంట్ ఇన్సూరెన్స్) అమలు చేసిందని కేటీఆర్ గుర్తు చేశారు. దురదృష్టవశాత్తూ ఎవరికైనా ప్రమాదం జరిగితే ఈ బీమా ద్వారా చాలామందికి డబ్బులు అందాయని తెలిపారు. అయితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పోయిన అక్టోబర్ నెలలో ఈ బీమా ప్రీమియంను కట్టకపోవడంతో, ఆటో కార్మికులు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు నెలకు 1,000 రూపాయల చొప్పున (సంవత్సరానికి రూ. 12,000) సహాయం చేస్తామని హామీ ఇచ్చిందని, అయితే, ప్రభుత్వం ఏర్పాటై దాదాపు రెండేళ్లు కావస్తున్నా ఆ హామీని నిలబెట్టుకోలేదని కేటీఆర్ విమర్శించారు. “రెండేళ్లకు కలిపి ప్రతి ఆటో డ్రైవర్‌కు ప్రభుత్వం రూ. 24,000 బాకీ ఉందని ముందు ఆ బాకీ కట్టండి అని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, 100 రోజుల్లో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిన సంక్షేమ బోర్డును కూడా రెండేళ్లు అవుతున్నా ఏర్పాటు చేయకపోవడం ప్రభుత్వానికి డ్రైవర్ల పట్ల ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అన్నారు.

**రాజన్న సిరిసిల్ల డ్రైవర్లకు వ్యక్తిగతంగా బీమా నేనే కడుతా**

మన రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఉండే ఆటో డ్రైవర్లు దాదాపు 5,000 మంది ఉన్నారు. వీరికి ప్రభుత్వం ఇన్సూరెన్స్ కట్టడం లేదు కాబట్టి, పార్టీ తరపున వ్యక్తిగతంగా నేను కట్టిస్తాను“ అని కేటీఆర్ ప్రకటించారు. ఇలా తాము బీమా కట్టడం ద్వారా రాష్ట్రమంతటా ప్రభుత్వానికి సిగ్గు వచ్చి, “వీళ్ల కడుతున్నప్పుడు మనం ఎందుకు కట్టొద్దు“ అని రాష్ట్రవ్యాప్తంగా డ్రైవర్లందరికీ బీమా కట్టే ఆలోచన వస్తుందనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపడుతున్నానని ఆయన వివరించారు. జిల్లాలోని ఆటో, ఏడు సీట్ల (సెవెన్ సీటర్స్), అవసరమైతే ట్రాలీ డ్రైవర్లందరి వివరాలను (పేరు, ఫోన్ నంబర్, ఆధార్ నంబర్) కచ్చితంగా సేకరించి, బుధవారం సాయంత్రంలోగా అందజేయాలని కేటీఆర్ అక్కడి నాయకులకు, ఆటో యూనియన్ల వారికి సూచించారు. ఈ లిస్ట్ అందిన వెంటనే మూడు, నాలుగు రోజుల్లోనే బీమా చెల్లింపునకు చెక్కులు పంపిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బిఆర్ ఎస్ నాయకులు బొల్లి రాంమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## సాహితీ రంగాన్ని ప్రోత్సహించాలి

**సన్మార్గంలో నడిపించే శక్తి.. సంగీత, సాహిత్యాల సొంతం**

**జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్**

*జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*
సమాజాన్ని సన్మార్గంలో నడిపించే శక్తి సంగీతం సాహిత్యాల సొంతమని జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని పుల్లూరి నారాయణ దాసు ఆశ్రమం ఆవరణలో సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ కలం స్నేహం



అనుబంధ సంస్థ ఆధ్వర్యంలో స్వర స్నేహం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ.. సాధారణ వ్యక్తులను సైతం సంస్కార వంతులుగా తీర్చిదిద్దే శక్తి సంగీత,



సాహిత్యాలకు ఉందని.. సాహితీవేత్తలు, కళాకారులను గౌరవించడం తమ బాధ్యత అని చెప్పారు.మహిళల్లో చైతన్యాన్ని నింపడానికి ఇలాంటి స్వర స్నేహం వంటి ఆత్మీయ సమ్మేళనం ఎంతో ఉత్సాహాన్ని ఇస్తాయని పేర్కొన్నారు.దేశ సంస్కృతీసంప్రదాయాలను భావితరాలకు అందించాలని అన్నారు. మహిళల్లో, పిల్లలోని సృజనాత్మకత వెలుగులోకి వస్తుందన్నారు.



మహిళల్లో దాగిఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి సంగీత నాట్యరంగంలో వేదిక ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.అనంతరం సంగీత సాహిత్య రంగంలో విజేతలను ప్రకటించి, విజేతలకు మెమోంటోలను ప్రదానం చేశారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ ని మేమొంటో అందజేసి శాలువాతో సత్కరించారు.ఈకార్యక్రమంలో జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీమన్ గోపాల్ ఆశ్చర్య గారు రాయికల్ (ఎం ఆర్ ఓ) శ్రీ నాగార్జున అధ్యక్షురాలు మేడిపల్లి రాధా, గగడం రచన, సింగం పద్మ, కొండూరు శ్రీలత, భానుప్రియ, రాధిక, మమత, శైలజ, పుష్ప రెడ్డి, శ్రీలక్ష్మి ్మ, మరియు స్వర స్నేహం సంగీత సాహిత్య సామాజిక సేవా సంస్థ సభ్యులు, మహిళలు, విద్యార్థులు, పాల్గొన్నారు.



## నేడు జిల్లా కేంద్రంలో ర్యాలీ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**
అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం, అక్రమ రవాణా దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ ఆదేశానుసారము వికలాంగులు వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్ వ్యక్తులు సాదికార సంస్థ, పోలీస్ శాఖ సంయుక్తంగా నేటి మధ్యాహ్నం 12గంటలకు స్థానిక ఏరియా ఆసుపత్రి నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయ ములుగు వరకు అవగాహన సదస్సు, ర్యాలీ నిర్వహించడము జరుగుతుంది. జిల్లాలోని అధికారులు,యువతీ యువకులు తప్పక హాజారు అయి విజయవంతం చేయవలసిందిగా జిల్లా సంక్షేమ అధికారి తుల.రవి కోరారు.

## విద్యార్థులకు ఆటల పోటీలు

**మంగపేట నవంబర్17, ప్రభాతవార్త.**



కేంద్ర ప్రభుత్వం మేర యువ భారత్ వరంగల్ కేంద్రం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మంగపేట మండలంలో కస్తూరిబాయి గాంధీ బాలికల పాఠశాలలో బాలికలకు షటిల్, కమలాపురం హై స్కూల్ రన్నింగ్,షటిల్, తగ్గాఫ్ ఫర్ బాలికలకు గేమ్స్ నిర్వహించడం జరిగింది. ముఖ్య అధితిగా మేనక, వానవాసి కళ్యణ పరిషత్ రాష్ట్ర సహకార్యదర్శి ఠాగూర్ కేంద్ర సింగ్, వానవాసి ములుగు జిల్లా సంయోజక్, మేర యువ భారత్ ములుగు జిల్లా బ్లాక్ కోర్డినేటర్ పెండ్యాల దశరథం, బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ ములుగు మెంబర్ ఇప్పలపెల్లి రమేష్, వానవాసి కళ్యణ పరిషత్ ములుగు జిల్లా క్రీడా ప్రముఖ్. ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు కప్ ట్రోపి, గోల్డుమెడల్ ఇవ్వడం జరిగింది. మేనక మాట్లాడుతు క్రీడాల వలన మానసిక ఉల్లాసం తో పాటు, క్రమశిక్షణ, ఆరోగ్యం, టీమ్ మేనేజ్మెంట్ వంటి ఎన్నో ఉపయోగలున్నాయని అన్నారు.

## పొగమంచులో ప్రయాణాలు వాయిదా వేసుకోండి

**మంగపేట నవంబర్17, ప్రభాతవార్త.** చలికాలం మొదలు కావడంతో ఉదయం, సాయంత్రం పొగమంచు ఎక్కువగా ఉంటుందని దయచేసి ప్రయాణాలు వాయిదా వేసుకోండి అని మంగపేట ఎస్ఐ టీవీఆర్ సూరి సోమవారం కోరారు. ప్రస్తుతం కాలంలో పొగ మంచు ఎక్కువగా ఉంటుంది కావున ప్రజలు తమ ప్రయాణాలను ఉదయం రాత్రి సమయంలో వాయిదా వేసుకోవాలని సరైన వెలుతు రు వచ్చిన తర్వాతనే ప్రయాణం చేయాలని రోడ్డుపైన ఎటువంటి వాహనాలను సరైన జాగ్రత్తలు లేకుండా నిలపరాదని కోరడం జరుగుతుంది ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు పాటించి పోలీసులకు సహకరించవలసిందిగా కోరారు.

## ప్రజావాణి కి ధరఖాస్తుల వెల్లువ

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త.**
కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు పరిష్కార నిమిత్తం ఎండార్స్మెంట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో 62 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.భూ సమస్యలు 17, గృహ నిర్మాణ శాఖకు 12, పెన్షన్ 05, ఉపాధి కల్పనకు 01, ఇతర ఇతర శాఖలకు సంబంధించినవి 27 దరఖాస్తుల వచ్చాయి. సమస్యలను విని వెంటనే పరిష్కారం చూపించడం లక్ష్యంగా ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.సంబంధిత అధికారులకు ఎండార్స్మెంట్ చేస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తులను సమయానికి పరిష్కరించడం అన్ని శాఖల బాధ్యత అని ఆయన తెలిపారు. ప్రతి ఫిర్యాదును జాగ్రత్తగా నమోదు చేసి, పరిష్కారం వరకు అధికారులు పర్యవేక్షి ంచాలని, అవసరమైతే క్షేత్రస్థాయి పరిశీలనలు కూడా చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎం పి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరేళ్లుగా ఒకేచోట విధులు...

**-- బదిలీలు చేపట్టాలని ఏఎల్ఎంల డిమాండ్**

*కమలాపూర్, ప్రభాత వార్త:*
కమలాపూర్ మండలంలోని విద్యుత్ శాఖలో పని చేస్తున్న ఏఎల్ఎంలు (అసిస్టెంట్ లైన్ మెన్) తమ బదిలీలను చేపట్టాలని కోరుతున్నారు. గతేడాది జేఎల్ఎం (జూనియర్ లైన్మెన్) నుంచి ఏఎల్ఎంగా పదోన్నతి పొందిన వీరిని ఇతర స్థానాలకు పంపకుండా, ఉన్న చోటునే కొనసాగిస్తున్నారు. 2019లో జేఎల్ఎంలుగా ఎంపికైన 15 మందికి మండలంలోని పలు ప్రాంతాల్లో పోస్టింగ్ ఇచ్చారు. అప్పటి నుంచి వీరిని ఇప్పటి వరకు కదిలించలేదు. పలుమార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా స్పందన లేదు. 2024లో ఏఎల్ఎంగా పదోన్నతి కల్పించిన సమయంలో నిబంధనల ప్రకారం ఇతర ప్రాంతాలకు పంపాలి కానీ నిబంధనను పక్కన పెట్టి ఇన్నాళ్లూ యథా స్థానంలోనే వారిని కొనసాగిస్తున్నారు. కొత్త స్థానంలో పోస్టింగ్ ఇస్తే ఒత్తిళ్లు తగ్గి, బాధ్యతలపై మరింత దృష్టిపెడతామని ఏఎల్ఎంలు చెబుతున్నారు. అధికారులు స్పందించి సాధారణ బదిలీలు చేపట్టాలని కోరుతున్నారు.

## అసలే అక్రమ ఇసుకదందా..

**అపై టీస్టాల్ వద్ద రోడ్డుపై పార్కింగ్**

**అధికారుల కనుసైగల్లో ఇసుకదందా..?**

**మరణ ప్రమాధాలు జరుగుతున్నా..**

**మాకేం సంబంధం అన్నట్లు వ్యవహారిస్తున్న అధికారులపై**

**ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు**

*నెల్లికుదురు,నవంబర్ 17,ప్రభాతవార్త*
తొర్రూరు డివిజన్లోని తొర్రూరు, నెల్లికుదురు, చిన్నగూడురు,నర్సింహులపేట,చిన్నగూడురు,పెద్దవంగర మండలాల ఆకేరువాగు పరివాహక ప్రాంతాల నుండి అక్రమ ఇసుక రవాణా జోరుగా జరుగుతుంది.ఇందిరమ్మ ఇండ్లకు ఏ అధికారులు పర్మిషన్ ఇస్తున్నారో కానీ,ఇదే అదునుగా భావించి ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక సంగతి ఏమో కానీ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా జోరుగు జరుగుతుంది.ఇందిరమ్మ ఇండ్లకు అధికారులు పర్మిషన్ ఇస్తే ఏఇసుక రిచ్కు పర్మిషన్ ఇస్తున్నారు..ఏ సమయంలో ఇసుక తోలుకోవాలి అనేది ఏమి అధికారులు పట్టించుకోవడం లేదని పరోక్షంగా అధికారులే అక్రమ ఇసుకకు బలాన్ని ఇస్తూ అందినంతా కిందిస్థాయి ఉద్యోగుల ద్వార లాగేస్తునారని డివిజన్ వ్యాప్తంగా ప్రజలు చర్చించుకుంటున్నారు.ఇటీవల ఇసుకతో అతివేంగా పోతున్న ట్రాక్టర్లతో అక్సిడెంట్లు అయ్యి ప్రాణాలు కొల్పొయిన సంఘటనలు అనేకం ఉన్నాయి,ఐనా ఇంతవరకు వాహానాల డ్రైవర్లకు సరైనా డ్రైవింగ్ లైసెన్సు ఉన్నాయా..లేదా ..! ఎందుకు ప్రమాధాలు జరుగుతున్నాయని చూడాల్సిన అర్టీఓ అధికారులు జాడపత్తాలేరని కనీసం ఎక్కడైన డ్రైవింగ్కు సంబందించిన ప్రత్యేక కార్యక్రమం చేపట్టి ప్రమాధాలకు కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేయడం లేదని,అసలు జిల్లాలో అర్టిఓ అధికారులు ఉన్నట్లా లేనట్లా అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇందిరమ్మ ఇండ్లకు ఇసుక పర్మిషన్ ఇచ్చినప్పుడు ఇసుక దందా ఏలా జరుగుతుందో చూడాల్సిన బాద్యత రెవిన్యు అధికారులది కాదా,ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రజలు అడుగుతున్నారు.ఆకేరువాగు పరివాహక ప్రాంతాల్లోని ఇసుక రీచ్ల్లో ఇసుక ఉందా లేదా అప్రదేశంలో పర్మిషన్ ఇవ్వాల వద్దాఅని అని పరిశీలిస్తూ అక్రమ ఇసుక నియంత్రించే మైనింగ్ అధికారులు మచ్చుకైనా కన్పించడం లేదని అశాఖ అధికారులు జిల్లాలో ఉన్నారు అనే కనీసం భయం లేకుండా అక్రమ ఇసుక రవాణ జరుగుతుండటంపై ప్రజలు ఆగ్రహాం వ్యక్తం చేస్తున్నారు.ఇక పోలీసులు పోలీస్స్టేషన్ ముందుగా అక్రమ ఇసుక ట్రాక్టర్లు పోతున్నా కనీసం మందలించడం లేదని,ఇసుక మాకు సంబంధం లేదని అనడంలో మర్మమేమిటనీ ప్రజలు వాపోతున్నారు.ప్రభుత్వ శాఖలు ఇన్ని ఉన్నప్పటికి ఇసుక దందా జరుగుందో అర్థం కావడం లేదని ప్రజల్లో అలోచనలు రేకిత్తిస్తున్నాయి.ఇదంతా ఇలా ఉంటే అక్రమ ఇసుకరవాణా దారులు దర్జాగా భస్టాండ్ నడిసెంటర్లో ఆపుకుని,టీస్టాల్ల వద్ద టైంపాస్ చేస్తుండటంతో ప్రభుత్వ శాఖల పనితీరు ఏలా ఉందో...ఏశాఖ అంటే ఇసుకదందా వ్యక్తులకు భయం ఉందో ఇట్టే తెలిసిపోతుందని బహిరంగా ప్రజలు వాపోతున్నారు.ఇప్పటికైన అధికారులు ఇసుక దందాను నిరోదించడంతోపాటు ప్రమాధాలను నివారించాలని కోరుతున్నారు.

## గడ్డిమందు తాగి యువకుడి ఆత్మహత్య

*తరిగొప్పుల, నవంబరు 17 ప్రభాతవార్త :*
గడ్డిమందుతాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు చికిత్స పొందుతూ మృతిచెందిన సంఘటన సోమవారం తరిగొప్పుల మండలం నర్సాపూర్ గ్రామంలో నెలకొంది. సంఘటనకు సంబంధించి గ్రామస్థుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.. నర్సాపూర్ గ్రామానికి చెందిన పల్లె సంజయ్(19) తల్లి అనారోగ్యంతో ఇటీవల మరణించగా, తండ్రి చాలాఏళ్లక్రితమే మరణించారని తెలిపారు. కాగా, ప్రేమవిఫలమైన సంజయ్ మనస్థాపం చెంది ఆదివారం సాయంత్రం ఎవరూలేని సమయంలో గడ్డిమందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వరంగల్లోని ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ యువకుడు సోమవారం మృతిచెందాడని తెలిపారు.